A DYNAMIC FILM WEEKLY

# చిత్రాంజలి

శుక్రవారం • 16 మే 2025

వెల: రూ.40/-




SPIRIT MEDIA
SPIRIT MEDIA & WAYFARER FILMS
PRESENTS
WAYFARER FILMS
AESTHETIC KUNJAMMA
DULQUER SALMAAN & BHAGYASHRI BORSE IN
కాంత
WRITTEN & DIRECTED BY
SELVAMANI SELVARAJ
PRODUCED BY
RANA DAGGUBATI, DULQUER SALMAAN,
PRASHANTH POTLURI, JOM VARGHESE
DANI SANCHEZ LOPEZ, LEWELLYN ANTHONY GONSALVES, JHANU CHANTHAR, THA.RAMALINGAM, SAIKRISHNA GADWAL,
SUJAI JAMES, THAMIZH PRABHA, POOJITA TADIKONDA, ARCHANA RAO, HARMANN KAUR, SURESH CHANDRA,
VAMSI SHEKAR, DECCAN DREAMS, AESTHETIC KUNJAMMA
ADITYA MUSIC

A DYNAMIC FILM WEEKLY
చిత్రాంజలి
సంపుటి: 25 - సంచిక: 21
16 మే 2025
20 పేజీలు వెల: రూ.40/-

ఎడిటర్ & పబ్లిషర్
ఏదుల జయప్రకాష్

డిజైనర్
వాసు N.S. పంట

కార్యాలయం:
JP MEDIA
# 3, ఫిలింనగర్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ కాంప్లెక్స్, ఫిలింనగర్, హైదరాబాద్- 500 096.
ఫోన్: 9959202958
E-mail:
chitranjali2@gmail.com

# 35 ఏళ్ల తర్వాత మళ్ళీ బిగ్ స్క్రీన్లపై మెగా స్టార్ చిరంజీవి వైభవం




టాలీవుడ్ నుంచి వచ్చి అతి పెద్ద సక్సెస్ సాధించిన సినిమాల్లో ఒకటిగా నిలిచిన చిత్రం 'జగదేకవీరుడు అతిలోక సుందరి'. అంతేకాదు మెగా స్టార్ చిరంజీవి కెరీర్లో ఓ మైలురాయిగా నిలిచిన సినిమా ఇది. 1990వ సంవత్సరం మే నెల 9వ తేదీన విడుదలైన ఈ సినిమా అప్పట్లో ఓ సంచలన మే. అయితే ఈ ఏడాది ఈ సినిమా 35వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని మే 9న మళ్లీ థియేటర్లలో విడుదలకు సిద్ధం చేశారు. అది కూడా 2D అండ్ 3D ఫార్మాట్లలో. ఈ సోషియో-ఫాంటసీ డ్రామాకు విజనరీ దర్శకుడు కే. రాఘవేంద్రరావు దర్శకత్వం వహించగా.. వైజయంతి మూవీస్ బ్యానర్పై ప్రముఖ నిర్మాత అశ్వినీదత్ నిర్మించారు. ఈ చిత్రంలో మెగాస్టార్ చిరంజీవికి జోడీగా శ్రీదేవి నటించి ప్రేక్షకుల మనసులను గెలుచుకుంది. అమ్రిష్పురి, అల్లు రామలింగయ్య, కన్నడ ప్రభాకర్, బ్రహ్మానందం, తనికెళ్ల భరణి, రామిరెడ్డి, బేబీ శాలిని వంటి ప్రతిభావంతులైన నటీనటులు కీలక పాత్రలు పోషించారు.

అయితే ఈ క్లాసిక్ చిత్రాన్ని లేటెస్ట్ ప్రింట్తో నేటితరం ప్రేక్షకుల ముందు పెట్టాలనే సవాలుతో చిత్ర బృందం ఎంతో కష్టపడింది. మూడు సంవత్సరాల పాటు ఎన్నో చోట్ల, ఎంత వెతికినా కూడా అసలైన నెగటివ్ దొరకలేదు. చివరికి దొరికిన కాపీ కూడా చాలా దెబ్బతిని ఉంది. అయినప్పటికీ, ప్రసాద్ కార్పొరేషన్ సహకారంతో చిత్రబృందం అవిశ్రాంతంగా శ్రమించి ప్రైమ్ ఫోకస్ సాయంతో 3D రూపానికి తీసుకురావడంలో విజయవంతమయ్యారు.

2018లో 'జగదేకవీరుడు అతిలోక సుందరి' నెగటివ్ రీల్ కోసం వెతుకులాట మొదలుపెట్టారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని ప్రతి మూలకు ఫోన్చేసి, చిన్న థియేటర్లలోనూ ఉపయోగపడే రీల్ ఉందేమో అడిగి తెలుసుకుంది చిత్ర బృందం. అయితే కొన్నిచోట్ల రీల్స్ పూర్తిగా డికంపోజ్ కాగా, చివరకు 2021 లో విజయవాడలోని అప్పారావు అనే వ్యక్తి వద్ద ఉపయోగపడే ప్రింట్ రీల్ ఒకటి దొరికిందని చిత్రబృందం చెబుతోంది. అదికూడా దుమ్ము ధూళితో నిండిపోయి మసకబడిపోయిన స్థితిలో ఉండగా.. చిత్రయూనిట్ అంతా ఎంతో కష్టపడి పునరుద్ధరణ ప్రారంభించారట. రీల్ ఎక్కడ ఎక్కడ కట్ అయిందో అక్కడ దానికి మరమ్మతు చేసి, జాగ్రత్తగా స్కాన్ చేశారు. ఫ్రేమ్ వారీగా ఉన్న డిజిటల్ స్క్రాచెస్ను తొలగించారు. తర్వాత చిత్రాన్ని 8K రెజల్యూషన్లో డిజిటైజ్ చేసి, 4K అవుట్పుట్గా మార్చారు. భారతీయ సినిమాలో ఇప్పటివరకు ఎవరూ ప్రయత్నించని విధంగా, చిత్రాన్ని 3D రూపంలోకి మార్చే సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నారు.

అనేక ఏళ్ల శ్రమ, నిబద్ధతతో పునరుద్ధరించిన ఈ చిత్రాన్ని ఇప్పుడు సరికొత్తగా థియేటర్స్ లోకి తీసుకొస్తున్నారు. గతంలో కంటే మెరుగైన అనుభూతితో 2D, 3D ఫార్మాట్లలో మే 9 నుంచి మళ్లీ థియేటర్లలో మీరు ఈ 'జగదేకవీరుడు అతిలోక సుందరి' చిత్రాన్ని ఎంజాయ్ చేయొచ్చు. సో.. మెగా ఫ్యాన్స్ అండ్ టాలీవుడ్ ఆడియన్స్ బీ రెడీ.

# కుబేర న్యూ పోస్టర్ రిలీజ్
## జూన్ 20న వరల్డ్ వైడ్ గ్రాండ్ రిలీజ్



ధనుష్, కింగ్ నాగార్జున, రష్మిక మందన్న, హైలీ యాంటిసిపేటెడ్ పాన్-ఇండియా మూవీ శేఖర్ కమ్ముల 'కుబేర'. అద్భుతమైన తారాగణంతో కుబేర భారతీయ సినిమాలో గేమ్-ఛేంజర్గా నిలవబోతోంది. ప్రస్తుతం ఈ సినిమా పోస్ట్ ప్రొడక్షన్ శరవేగంగా జరుగుతోంది. తాజాగా సినిమా నుంచి సరికొత్త పోస్టర్ను మేకర్స్ రిలీజ్ చేశారు. ధనుష్ రష్మిక మందన చిరునవ్వులతో కనిపించిన ఈ పోస్టర్ అదిరిపోయింది. ఇప్పటికే సినిమాలోని నాలుగు ప్రధాన పాత్రలను పరిచయం చేసిన ఈ సినిమా ఫస్ట్ గ్లింప్స్ అద్భుతమైన స్పందనతో అంచనాలను పెంచింది. ఇటీవల రిలీజ్ అయిన ఫస్ట్ సింగిల్ పోయిరా మామ చార్ట్ బస్టర్ హిట్ అయింది. మ్యూజిక్ చార్ట్స్లో టాప్ ట్రెండింగ్లో ఉంది. 'పోయిరా మామా' సాంగ్తో కుబేర మీద ఉన్న హైప్ నెక్స్ట్ లెవెల్కి చేరుకుంది. మేకర్స్ త్వరలో ప్రమోషన్స్ను కిక్ స్టార్ట్ చేయబోతున్నారు. క్యారెక్టర్ బేస్డ్ నరేటివ్స్తో అదరగొట్టే శేఖర్ కమ్ముల ఈ చిత్రాన్ని నెవర్ బిఫోర్గా తీర్చిదిద్దారు, ఇది ఈ సంవత్సరంలో అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రాలలో ఒకటిగా నిలిచింది.

కుబేర జూన్ 20, 2025న తమిళం, తెలుగు, హిందీ, కన్నడ, మలయాళ భాషలలో ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.

# వైరల్గా మారిన మెగా పోస్ట్



మెగా ఫ్యామిలీ నుండి గుడ్ న్యూస్ వినిపించింది. మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్, నటి లావణ్య త్రిపాఠి పెళ్లి చేసుకున్న సంగతి అందరికీ తెలిసిందే. ఇటీవలే వీరిద్దరూ తల్లిదండ్రులు కాబోతున్నారని వార్తలు సోషల్ మీడియాలో గట్టిగానే వినిపించాయి. ఇదిలా ఉండగా వారిద్దరూ నేడు వారి సోషల్ మీడియా అయిన ఇన్స్టాగ్రామ్లో పెట్టిన ఒక పోస్ట్ మరింత వైరల్గా మారింది. వారి జీవితంలోని ఒక గొప్ప పాత్ర రాబోతుందంటూ వారు ఇరువురు ఒకరి చేతిలో ఒకరు పట్టుకుంటూ చాలా చిన్న షూస్ వారి వేళ్ళకు వేసుకొని పెట్టిన పోస్ట్ ఈ వార్తను నిజం చేస్తూ క్లారిటీ ఇవ్వడం జరిగింది. ఈ ఇరువురి దంపతులు తల్లిదండ్రులు కాబోతున్నారని అర్థమవుతుంది.

# 'డ్రాగన్' షూటింగ్తో పాటు.. ఫ్యామిలీ ఫన్లో మునిగిన ఎన్టీఆర్, ప్రశాంత్ నీల్



మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్, మాస్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ కలయికలో రూపొందుతున్న 'డ్రాగన్' సినిమా కోసం అభిమానులు ఉవ్విళ్లూరుతున్నారు. ఈ చిత్రం షూటింగ్ ఊపందుకున్న వేళ, ఎన్టీఆర్, ప్రశాంత్ నీల్ తమ కుటుంబాలతో కలిసి సరదాగా గడిపిన క్షణాల ఫోటోలు సోషల్ మీడియాలో సందడి చేస్తున్నాయి.

'డ్రాగన్' సినిమా పూర్తి మాస్ యాక్షన్తో అభిమానుల అంచనాలను ఆకాశానికి తాకేలా చేసింది. ఇటీవల షూటింగ్లో చేరిన ఎన్టీఆర్, భారీ యాక్షన్ సన్నివేశాలను చిత్రీకరిస్తూ బిజీగా ఉన్నారు. షూటింగ్కు బ్రేక్ దొరికిన సమయంలో ఎన్టీఆర్, ప్రశాంత్ నీల్ తమ భార్యలతో కలిసి ఫ్యామిలీ టైమ్ను ఆస్వాదిస్తున్నారు. ఈ సందర్భంగా వారు సరదాగా గడిపిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. 'డ్రాగన్' టీమ్ ఈ చిత్రాలను షేర్ చేయడంతో ఫ్యాన్స్ సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అయితే, సినిమాకు సంబంధించిన అధికారిక అప్డేట్స్ను కూడా త్వరగా ఇవ్వాలని అభిమానులు కోరుతున్నారు

# కొత్త వారితో కొత్త కథల్ని చేసి అందరినీ అలరించడమే నా లక్ష్యం..

## ‘శుభం’ ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో నిర్మాత, ప్రముఖ నటి సమంత

**ప్రముఖ నటి సమంత నిర్మాణ రంగంలోకి అడుగు పెట్టారు. సమంత నేతృత్వంలోని వస్తున్న తొలి చిత్రం ‘శుభం’. ట్రా లా లా మూవింగ్ పిక్చర్స్ బ్యానర్ మీద సమంత నిర్మిస్తున్న ఈ చిత్రాన్నికి ప్రవీణ్ కంద్రేగుల దర్శకత్వం వహించారు. ఈ సినిమాకు వివేక్ సాగర్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, క్లింటన్ సెరెజో సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రం మే 9న ప్రపంచవ్యాప్తంగా విడుదలవుతోంది. ఈ క్రమంలో ఆదివారం నాడు విశాఖపట్నంలో ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు.**



**సమంత మాట్లాడుతూ ..** వైజాగ్‌కు వస్తే ప్రతీసారి సినిమా బ్లాక్ బస్టర్ వస్తోంది. వైజాగ్‌లో అభిమానుల్ని చూసి నాకు నిజమైన ప్రేమ ఏంటో అర్థమైంది. మా డైరెక్టర్ ప్రవీణ్ ఎనర్జీ చూసి నేను అంతా మర్చిపోయాను. నిర్మాతగా నేను ఓ కొత్త ఆలోచనతో ఈ ‘శుభం’ సినిమాను స్టార్ట్ చేశాను. కొత్త వారితో కొత్త కథల్ని చేసి అందరినీ అలరించాలనే ఉద్దేశంతో ట్రా లా లా ప్రొడక్షన్ బ్యానర్‌ను స్టార్ట్ చేశాను. అదే నా లక్ష్యం. మే 9న ఫ్యామిలీతో కలిసి మా మూవీని చూడండి. ఈ సినిమాను చూసి థియేటర్ నుంచి ఓ మంచి నవ్వుతో బయటకు వస్తారు’ అని అన్నారు.

**ప్రవీణ్ కంద్రేగుల మాట్లాడుతూ..** “శుభం’ సినిమా అద్భుతంగా ఉంటుంది. ఇంతవరకు తెలుగులో ఇలాంటి కంటెంట్ రాలేదు. ఇలాంటి కొత్త కంటెంట్ రావడం చాలా అరుదు. ఇలాంటి హారర్, కామెడీ జానర్‌లో చిత్రాలు రాలేదు. ఇలాంటి సినిమాలకు ఇప్పుడు బ్రాండ్ అయ్యారు. సమంతగారి లాంటి వారు లేకపోతే మా ‘శుభం’ ఇక్కడి వరకు వచ్చి ఉండేది కాదు. నన్ను నమ్మి రాజ్ అండ్ డీకే గారు ‘సినిమా బండి’ అవకాశం ఇచ్చారు. నేను వారికి ఎప్పుడూ రుణ పడి ఉంటాను. రైటర్స్ వల్లే సినిమా నిలబడుతుంది. ఈ చిత్రానికి వసంత్ అద్భుతమైన కంటెంట్ ఇచ్చారు. హర్షిత్ ఎంతో సహజంగా నటించాడు. శ్రీనివాస్ ఓ దర్శకుడిగా కాకుండా నటుడిగా మాతో కలిసిపోయారు. షాలినీలో మంచి రైటర్ ఉన్నారు. చరణ్ అద్భుతంగా నటించాడు. ఈ చిత్రాన్ని మార్నింగ్ షో చూసే వారు చాలా లక్కీ. శనివారంకి టాక్ మొత్తం బయటకు వస్తుంది. సినిమా గురించి ప్రతీ ఒక్కరూ మాట్లాడుకుంటారు. ఈ మూవీ బ్లాక్ బస్టర్ అవుతుంది’ అని అన్నారు.

**రైటర్ వసంత్ మరింగంటి మాట్లాడుతూ..** ‘సమంతగారి వల్లే ఈ ప్రాజెక్ట్ ఇక్కడివరకు వచ్చింది. సమంతగారి వల్లే ఈ ప్రాజెక్ట్ గురించి అంతా మాట్లాడుకుంటున్నారు. ప్రవీణ్‌ది చిన్న పిల్లాడి మనస్తత్వం. సినిమాపట్ల ఎక్కువ ప్యాషన్ ఉంటుంది. మేం ‘సినిమా బండి’కి కలిసి పనిచేశాం. రాజ్‌గారు మాకు ఎన్నో ఇన్‌పుట్స్ ఇచ్చారు. సీరియల్స్‌ని అందరూ తక్కువచేసి మాట్లాడుతుంటారు. కానీ నాకు వాటిపై చాలా గౌరవం ఉంటుంది. అదే ఇందులో హారర్ ఫాంలో చూపించాం. కుటుంబ సమేతంగా ఈ మూవీని చూడొచ్చు. మే 9న మా చిత్రం రాబోతోంది. అందరూ చూడండి’ అని అన్నారు.

**హర్షిత్‌రెడ్డి మాట్లాడుతూ..** ‘మెయిల్ చిత్రం తరువాత ఒక సారి ఎయిర్ పోర్టులో రాజ్ అండ్ డీకే సర్ నన్ను గుర్తు పట్టారు. అప్పుడే ‘శుభం’ చిత్రానికి నాంది పడినట్టుంది. ‘శుభం’ కథ అద్భుతంగా ఉంటుంది. వసంత్‌గారి కథ ఎంత అద్భుతంగా ఉంటుందో.. తెరపై తీసుకు రావడంలో ప్రవీణ్‌గారు మ్యాజిక్ చేశారు. ప్రవీణ్ అన్నతో పనిచేసే అవకాశం రావడం అదృష్టం. కథే మా అందరినీ ఒకే దగ్గరకు తీసుకు వచ్చింది. శ్రియా, శ్రావణి, షాలినీ అందరూ అద్భుతంగా నటించారు. చరణ్, నా జర్నీ ఒకేలా అనిపిస్తుంది. శ్రీనివాస్ అన్న మాతో చక్కగా కలిసిపోయారు. క్లింటన్‌గారి సాంగ్స్ అద్భుతంగా ఉంటాయి. వివేక్ సాగర్ బీజీఎం అందరినీ షేక్ చేస్తుంది. సమంతగారంటే నాకు చాలా ఇష్టం. సమంతగారి ప్రొడక్షన్‌లో నేను మొదటి హీరో అని గర్వంగా చెప్పుకుంటాను. సమంతగారి ప్రాజెక్ట్ అంటే ఓ క్వాలిటీ, ఓ హానెస్టీ ఉంటుంది. ‘శుభం’ లాంటి చిత్రాన్ని మాతో తీసిన సమంత గారికి థాంక్స్. మే 9న మా చిత్రం రాబోతోంది. అందరూ చూడండి’ అని అన్నారు.

**నటుడు చరణ్ మాట్లాడుతూ..** ‘వైజాగ్‌లో షూటింగ్ చేసి వెళ్లిన తరువాత చాలా బాధగా అనిపించింది. వైజాగ్‌ను వదిలి వెళ్లాలని అనిపించలేదు. ఇక్కడ షూట్ చేసిన చిత్రాలన్నీ హిట్ అవుతుంటాయి. మా కాలేజీలో సమంతకి ఓ రేంజ్ క్రేజ్ ఉండేది. సమంతగారంటే నాకు చాలా అభిమానం. ఆమె చాలా కష్టపడుతుంటారు. సినిమాల పట్ల ఆమెకు చాలా ప్యాషన్ ఉంటుంది. ప్రవీణ్ అన్న, వసంత్ అన్న కాంబినేషన్ బాగుంటుంది. మే 9న మా చిత్రం రాబోతోంది. హారర్, కామెడీ ఇలా అన్ని అంశాలుంటాయి. కచ్చితంగా థియేటర్లోనే చూడండి’ అని అన్నారు.

**శ్రీనివాస్ గవిరెడ్డి మాట్లాడుతూ..** ‘సమంతగారు చాలా డేరింగ్‌గా ‘శుభం’ సినిమాను నిర్మించారు. ఈ చిత్రంలో మాతగా కనిపిస్తారు. ఈ చిత్రంతో ఎంతో మంది ఆర్టిస్టుల్ని పరిచయం చేసి మాతగా మారారు. ఇంకా ఇలాంటి చిత్రాలెన్నో నిర్మించారు. ప్రవీణ్ కంద్రేగుల చాలా మంచి వ్యక్తి. వసంత్‌గారి రైటింగ్ అద్భుతంగా ఉంటుంది. హిమాన్‌గారు సెట్స్‌లో చాలా సీరియస్‌గా ఉండేవారు. మృదుల కెమెరా వర్క్ అందరికీ నచ్చుతుంది. ఈ చిత్రంతో నాకు చాలా మంది మంచి స్నేహితులు అయ్యారు. మే 9న మా చిత్రం రాబోతోంది. అందరూ చూడదగ్గ చిత్రమ’ని అన్నారు.

**శ్రియా కొంతం మాట్లాడుతూ..** “శుభం’ చిత్రంలో నాకు ఇంత మంచి అవకాశం ఇచ్చిన సమంత గారికి థాంక్స్. ప్రవీణ్ కంద్రేగుల మమ్మల్ని ఎంతో బాగా చూసుకున్నారు. మా చిత్రం మే 9న రాబోతోంది. అందరూ తప్పకుండా చూడండి’ అని అన్నారు.

**శ్రావణి లక్ష్మీ మాట్లాడుతూ..** ‘మాకు ఇంత మంచి అవకాశం ఇచ్చిన సమంతగారికి, ప్రవీణ్‌గారికి థాంక్స్. శుభం టీం అంతా ఫ్రెండ్స్‌లా మారిపోయాం. మే 9న మా ‘శుభం’ చిత్రం రాబోతోంది. అందరూ చూడండి’ అని అన్నారు.

**షాలిని మాట్లాడుతూ..** “శుభం’ కథ బాగుంటుంది. వసంత్ గారి రైటింగ్ అద్భుతంగా ఉంది. ఇంత మంచి ప్రాజెక్ట్‌లో, కథలో భాగమైనందుకు ఆనందంగా ఉంది. ప్రవీణ్‌గారికి సెట్‌లో పూనకాలు వస్తుంటాయి. ఆయనతో కలిసి పని చేయడం సంతోషంగా ఉంది. మాకు అవకాశం ఇచ్చిన సమంతగారికి థాంక్స్. మే 9న మా సినిమా రాబోతోంది. అందరూ చూడండి’ అని అన్నారు.

**Himank మాట్లాడుతూ..** ‘నందినీరెడ్డిగారు మమ్మల్ని ఎప్పుడూ ప్రోత్సహిస్తూనే ఉంటారు. సమంతగారికి ఈ చిత్రం మంచి విజయాన్ని అందించాలి. మళ్లీ మళ్లీ మాతో అసోసియేట్ అవ్వాలి. సినిమా టీం అంతా కలిసి ఎంతో ఫ్రెండ్లీగా షూటింగ్ చేశారు. రాజ్ గారి సహకారంవల్లే ఈ చిత్రం ఇక్కడి వరకు వచ్చింది. మే 9న రాబోతోన్న ‘శుభం’ సినిమాను అందరూ చూడండి’ అని అన్నారు.


**ఐకానిక ప్రతినిధి అవినాష్ మాట్లాడుతూ..** ‘నిర్మాతగా తొలి సినిమాతో ముందుకు వస్తున్న సమంతగారికి ఆల్ ది బెస్ట్. శుభం చిత్రం పెద్ద సక్సెస్ కావాలని కోరుకుంటున్నామ’ని అన్నారు.

# పుష్ప 2 విడుదల సమయంలో గాయపడ్డ శ్రీతేజ్ ప్రస్తుత పరిస్థితి ఎలా ఉంది?



సంధ్య థియేటర్ తొక్కిసలాటలో ఘటనలో గాయపడి చికిత్స పొందుతున్న శ్రీతేజ్‌ను కిమ్స్ ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ చేసి ఏషియన్ ట్రాన్స్‌కేర్ రిహాబిలిటేషన్ కేంద్రానికి తరలించిన విషయం తెలిసిందే. రిహాబిలిటేషన్ కేంద్రంలో ట్రీట్‌మెంట్ తీసుకుంటున్న శ్రీతేజ్‌ను సోమవారం ఉదయం నిర్మాత అల్లు అరవింద్, నిర్మాత బన్నీ వాసు పరామర్శించారు. శ్రీతేజ్ ఆరోగ్య పరిస్థితిని డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు.

శ్రీతేజ్ హాస్పిటల్‌లో ఉన్నప్పటి నుంచి అతని యోగ క్షేమాలను అల్లు అర్జున్, అల్లు అరవింద్, బన్నీ వాసు ఎప్పటికప్పుడు అడిగి తెలుసుకుంటూనే ఉన్నారు. శ్రీతేజ్ హాస్పిటల్ ఖర్చులతో పాటు, అతని కుటుంబానికి హీరో అల్లు అర్జున్, దర్శకుడు సుకుమార్, మైత్రీ మూవీస్ నిర్మాతలు నవీన్ ఎర్నేని, యలమంచలి రవిశంకర్‌లు ఆర్థికంగా సహాయం చేసిన సంగతి తెలిసిందే. శ్రీతేజ్ మళ్లీ ఎప్పటిలానే నార్మల్ స్థితికి వచ్చి, అందరితో కలిసి స్కూల్‌కు వెళ్లే వరకు, అలాగే భవిష్యత్‌లో అతనికి ఏ అవసరం వచ్చినా అతనికి, అతని ఫ్యామిలీకి అండగా ఉండేందుకు అల్లు అర్జున్ సైతం కమిటై ఉన్నారు. కిమ్స్ ఆస్పత్రిలో చికిత్స మొదలు, ప్రస్తుతం రిహాబిలిటేషన్ సెంటర్‌లో ట్రీట్‌మెంట్ వరకు ఎప్పటికప్పుడు అల్లు అరవింద్, బన్నీ వాసులను పంపించి, శ్రీతేజ్ ఆరోగ్యపరిస్థితిని అల్లు అర్జున్ తెలుసుకుంటూనే ఉన్నారు.


SMT. ANITHA PRESENTS
SRI VENKATESWARA CREATIONS
A 'DIL' RAJU PRODUCTION
4TH JULY
IN THEATRES
NITHIIN
తమ్ముడు
SRIRAM VENU
RAJU SHIRISH
K V GUHAN B.AJANEESH LOKNATH SH PRAWIN PUDI G M SEKHAR

**'మారుతున్న కాలానికి అనుగుణంగా మారుతున్న టెక్నాలజీని సినీ రంగంలోకి పరిచయం చేయాలనే దృఢ సంకల్పంతో దిల్ రాజు గారు లోర్వెన్ AI స్టూడియోని లాంచ్ చేయడం అభినందనీయం. లోర్వెన్ AI స్టూడియో ఎంటర్‌టైన్‌మెంట్ వరల్డ్‌ని నెక్స్ట్ లెవల్ కి తీసుకెళ్లాలని కోరుకుంటున్నాను' అన్నారు తెలంగాణ ఐటీ మినిస్టర్ శ్రీ దుద్దిళ్ళ శ్రీధర్ బాబు. ప్రముఖ నిర్మాత దిల్ రాజు లోర్వెన్ AI స్టూడియోని గ్రాండ్‌గా లాంచ్ చేశారు. ఈ ఈవెంట్‌కి తెలంగాణ ఐటీ మినిస్టర్ శ్రీ దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సినీ పరిశ్రమకు చెందిన అతిరథమహారథులు హాజరైన ఈ వేడుకు చాలా గ్రాండ్‌గా జరిగింది.**



# దిల్ రాజుగారి లోర్వెన్ AI స్టూడియో ఎంటర్‌టైన్‌మెంట్ వరల్డ్‌ని నెక్స్ట్ లెవల్‌కి తీసుకెళ్లాలని కోరుకుంటున్నాను

## -స్టూడియో లాంచ్ ఈవెంట్‌లో తెలంగాణ ఐటీ మినిస్టర్ శ్రీధర్‌బాబు

**'లోర్వెన్ AI స్టూడియో లాంచ్ ఈవెంట్‌లో తెలంగాణ ఐటీ మినిస్టర్ శ్రీ డి.శ్రీధర్ బాబు మాట్లాడుతూ..** అందరికీ నమస్కారం. నా మిత్రులు దిల్ రాజుగారు మారుతున్న కాలానికి అనుగుణంగా మారుతున్న టెక్నాలజీని సినీ రంగంలోకి పరిచయం చేయాలనే దృఢ సంకల్పంతో ఈరోజు' లోర్వెన్ AI స్టూడియోని లాంచ్ చేస్తున్న సందర్భంలో వారికి వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. పేరుగాంచిన నిర్మాతలు దర్శకులు సినీ రంగంలో వివిధస్థాయిల్లో వారి పాత్ర నిర్వహిస్తున్న అందరికీ నమస్కారం. దిల్ రాజుగారి విజన్‌కి కంగ్రాజులేషన్స్. మూవీ వరల్డ్‌కి ఫ్యూచర్టిక్ టెక్నాలజీని బిల్డ్ చేసిన దిల్ రాజుగారికి వారి టీంకి అభినందనలు. క్వాంటం నెక్స్ట్ లెవెల్ ఆఫ్ టెక్నాలజీ. వారు 'లోర్వెన్ AI స్టూడియోలో భాగస్వామ్యం కావడం అభినందనీయం. తెలంగాణ టెక్నాలజీ డ్రివెన్ స్టేట్. గత మూడు దశాబ్దాలుగా మనం లీడర్స్ ఆఫ్ టెక్నాలజీ అని ఈ వరల్డ్‌కి ప్రూవ్ చేసుకున్నాం. హాలీవుడ్‌కి ధీటుగా హైదరాబాదు ఎదుగుతోంది. ఈరోజు జరిగిన నాలుగు ప్రొడక్ట్స్ లాంచ్ ఎంటర్టైన్మెంట్‌లో గేమ్ చేంజెర్స్ అనిపిస్తున్నాయి. ఈ టెక్నాలజీని మూవీతో బ్లెండ్ చేయడమనేది ఎంటర్టైన్మెంట్ నెక్స్ట్ లెవెల్ స్టెప్. దిల్ రాజుగారు వారి టీం కలిసి చేసిన ఈ ప్రోడక్ట్ అద్భుతం. చాలా సినిమాలు ఎఐ ఇంటిలిజెన్స్ ఆధారంగా వస్తున్నాయి. క్రియేటివిటీని డూప్లికేట్ చేయలేం గానీ క్రియేటివిటీని టెక్నాలజీతో ఎన్హాన్స్ చేయవచ్చు. టెక్నాలజీ కొత్త అవకాశాలు తెరపైకి వస్తాయి. కొత్త కొత్త ఉద్యోగాలు వస్తాయి. చాలా జాబ్స్ క్రియేట్ అవుతాయి. ప్రతి రంగంలో మారుతున్న కాలానికి అనుగుణంగా టెక్నాలజీని అడాప్ట్ చేసుకోవాల్సిన అవసరం ఉంటుంది. దిల్‌రాజు గారు ఎప్పుడు కూడా ముందు వరుసలో ఉండి లీడర్‌గానే ఆయన జర్నీని కొనసాగిస్తున్నా. ఆయ న 'లోర్వెన్ AI స్టూడియో నెక్స్ట్ లెవలో టెక్నాలజీ లోకి వెళ్లాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా ను. దిల్ రాజుగారు ఈ విజన్‌తో రావడం చాలా ఆనందాన్నిచ్చింది. దిల్‌రాజుగారి లాంటి కింగ్ ఆఫ్ మూవీ ప్రొడక్షన్ ప్రొడ్యూసర్ ఏఐలోకి రావడం శుభ పరిణామం. ఆయన ఈ వేడుకకి నన్ను ఆహ్వానించడం చాలా ఆనందాన్ని ఇచ్చింది. దిల్‌రాజుగారికి వారి కుటుంబానికి వారి టీమ్ అందరికీ ఆల్ ది వెరీ బెస్ట్. ఇది అద్భుతమైనటువంటి విజయాన్ని సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను' అన్నారు

**డైరెక్టర్ అనిల్ రావిపూడి మాట్లాడుతూ..** దిల్ రాజుగారిని ఈ ప్రోడక్ట్ గురించి అడిగినప్పుడు దీనివల్ల చాలా వర్క్ లోడ్ తగ్గుతుందని చెప్పారు. ఈరోజు అది ప్రజెంట్ చేసి చూపించారు. ఏఐ మన ఐడియాని ఎంతో కొంత ఎన్హాన్స్ చేసి ప్రజెంట్ చేస్తుంది. అది యూజ్ ఫుల్ అవుతుందని గట్టిగా నమ్ముతున్నాను. మారుతున్న కాలాన్ని బట్టి మనము మారాలి. పరిగెత్తాలి. దిల్ రాజు గారికి ఆల్ ది వెరీ బెస్ట్'అన్నారు

**డైరెక్టర్ వంశీ పైడిపల్లి మాట్లాడుతూ...** అందరికి నమస్కారం. రాజుగారు లార్డ్ వెంకటేశ్వర పేరుతోనే 'లోర్వెన్ AI పెట్టారు. వెంకటేశ్వర స్వామి మనందరి ఎమోషన్. క్రియేటివిటీ అనేది ప్యూర్ ఎమోషన్. దిల్ రాజు గారు ఎప్పుడు దూరదృష్టితో ఆలోచిస్తారు. రాజు గారు ఎఐ గేమ్‌లో అందరికంటే ముందే ఎంటర్ అయ్యారు. ఈ ప్రోడక్ట్‌లో ఉన్న గ్రేట్నెస్ ఏంటంటే ఇందులో అన్ని ఇండియన్ ఫిలిమ్స్ సంబంధించిన ఇంటీలిజెన్స్‌ని ఫీడ్ చేశారు. ఇది తప్పకుండా చాలా యూజ్ ఫుల్‌గా ఉంటుంది టీమ్ అందరికీ వెరీ బెస్ట్'అన్నారు

**డైరెక్టర్ సుకుమార్ మాట్లాడుతూ...** దిల్‌రాజు గారు మా అందరికీ షాక్ ఇచ్చారు. అందరి కంటే ముందుగా ఎఐని అడాప్ట్ చేసుకున్నారు. ఆయన ప్రజెంటేషన్ ఇచ్చినప్పుడు నాకు చాలా బాగా అనిపించింది. ఇలాంటివి చాలా యూజ్ ఫుల్‌గా ఉంటాయి. రాజుగారు చాలా హ్యాపీగా ఉంది. ఇది అందరికీ హెల్ప్ అవుతుంది. దిల్ రాజు గారికి అభినందనలు' అన్నారు

**డైరెక్టర్ బాబీ మాట్లాడుతూ...** ఇలాంటి టెక్నాలజీని అందుబాటులోకి తెస్తున్న దిల్ రాజు గారికి ధన్యవాదాలు. నాకు తెలిసిన ఏఐ అంటే దిల్ రాజుగారి శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్. నేను మిస్టర్ పర్ఫెక్ట్ సినిమాకి ఒక రైటర్‌గా జాయిన్ అయ్యాను. ఒక ఐడియాని ఎలా జనరేట్ చేయాలి దాన్ని ఎలా డెవలప్ డెవలప్మెంట్ చేసుకుంటూ తీసుకెళ్లాలని దిల్ రాజుగారి దగ్గరే చూశాను. ఈ కంపెనీ బిగ్ సక్సెస్ కావాలని కోరుకుంటున్నాను

**డైరెక్టర్ నాగ్ అశ్విన్ మాట్లాడుతూ..** రాజు గారు ఈ ప్రాజెక్టు గురించి చెప్తున్నప్పుడు ఆయన ఎంత హానెస్ట్‌గా ఉన్నారో అర్థమైంది. ఈ ప్రోడక్ట్‌లో ఆయన పేషన్ కనిపించింది. అప్డేట్ కావడం అంతా ఈజీ కాదు. దిల్ రాజు గారికి కంగ్రాట్యులేషన్స్. ఈ సాఫ్ట్వేర్ యూజ్ చేయడానికి ఆసక్తి ఎదురు చేస్తున్నాను. ఇది క్రియేటివిటీని ఎన్హాన్స్ చేస్తుందని భావిస్తున్నాను. గుడ్ లక్' అన్నారు.

**దర్శకేంద్రులు రాఘవేంద్రరావు మాట్లాడుతూ...** లార్డ్ వెంకటేశ్వర స్వామిని దిల్ రాజు గారు నమ్ముకున్నారు. కాబట్టి విజయాలే తప్ప అపజయాలు ఉండవు. దిల్ రాజుగారి కాంట్రిబ్యూషన్‌కి ఆల్ ది వెరీ బెస్ట్ చెబుతూ ఈ కంపెనీ పెద్ద సక్సెస్ కావాలని కోరుకుంటున్నాను.

**డైరెక్టర్ వివి వినాయక్ మాట్లాడుతూ..** లెజెండ్రీ డైరెక్టర్ రాఘవేంద్రరావుగారితో కలిసి ఈ స్టేజిని పంచుకోవడం చాలా ఆనందంగా ఉంది. లార్డ్ వెంకటేశ్వర పేరుపై దిల్‌రాజుగారు పెట్టిన అన్ని బిజినెస్‌లు సక్సెస్ అయ్యాయి. ఇది కూడా సక్సెస్ కావాలని కోరుకుంటున్నాను. దిల్‌రాజు గారికి ఆల్ ది వెరీ బెస్ట్.

**నిర్మాత దిల్ రాజ్ మాట్లాడుతూ...** అందరికీ నమస్కారం. ఏఐ గురించి గత రెండేళ్లుగా డిస్కషన్ స్టార్ట్ చేశాం. మా కంపెనీ నుంచి స్టార్ట్ అయిన టీం, క్వాంటంతోకలసి సినిమా గురించి డెవలప్ చేయాలని నిర్ణయించుకున్నాం. 360 డిగ్రీస్ సినిమాని ఎలా చేయొచ్చు అనేది క్రియేటివ్‌గా డెవలప్ చేయడం జరిగింది. స్క్రిప్ట్ ఐడియా నుంచి స్క్రిప్ట్ ఫైనల్ అయ్యేవరకు ఒక స్టేజ్. న్యూ కమ్మర్స్‌కి ఇది చాలా యూజ్ ఫుల్‌గా ఉంటుందని డెవలప్ చేయడం జరిగింది. స్క్రిప్ట్ అయిపోయిన తర్వాత మేజర్‌గా ప్రీ ప్రొడక్షన్ గురించి ఎంత టెన్షన్ పడుతున్నామో సినిమా వాళ్ళకి తెలుసు. సెకండ్ స్టేజ్ ప్రీ ప్రొడక్షన్. తర్వాత షూటింగ్ ప్రాసెస్, పోస్ట్ ప్రొడక్షన్. తర్వాత ప్రమోషన్స్. ఇలా స్టెప్ బై స్టెప్‌గా డెవలప్ చేయడం జరిగింది. స్క్రిప్ట్ అయిపోయిన తర్వాత చేసే ప్రీ ప్రొడక్షన్‌ని ఎఐలో ఎలా చేయొచ్చు అనేది చేయడం జరిగింది. అది చాలా మిరాకిల్‌గా అనిపిస్తుంది. చాలామంది డైరెక్టర్స్‌కి ప్రొడ్యూసర్స్‌కి దీని గురించి చూపించడం జరిగింది. అందరూ కూడా అప్రిషియేట్ చేశారు. వాళ్ళ అప్రిషియేషన్ ఒక ఎనర్జీని ఇచ్చింది. స్క్రిప్ట్ కంప్లీట్ అయిన తర్వాత ప్రీ ప్రొడక్షన్‌లో మనం హెూమ్ థియేటర్‌లో విత్ సౌండ్ ఎఫెక్ట్స్ సినిమా చూడొచ్చు. అది మెయిన్ టార్గెట్. పోస్ట్ ప్రొడక్షన్లో డైరెక్టర్ ఏది అనుకుని సినిమాని తీశాడు ఫైనల్ కట్ సినిమా చూడొచ్చు. ఈ విషయంలో ముఖ్యంగా మూడు టార్గెట్స్ ఉన్నాయి. సక్సెస్ పర్సెంటేజ్‌ని పెంచవచ్చు. ప్రీ ప్రొడక్షన్ పోస్ట్ ప్రొడక్షన్‌లో డైరెక్టర్‌కి టైం సేవ్ అవుతుంది. టైమ్ సేవ్ అవ్వడం వల్ల దర్శకులు ఇంకా ఎక్కువ సినిమాలు తీస్తారు. అలాగే ప్రొడ్యూసర్స్‌కి టైం సేవ్ కావడం వల్ల మనీ సేవ్ అవుతుంది. 'లోర్వెన్ AI అనేది ఎమోషన్ లేని ఒక ఫస్ట్ ఏడిగా భావించవచ్చు. ఇది డైరెక్టర్స్‌కి క్రియేటివ్ సైట్ చాలా హెల్ప్‌ఫుల్‌గా ఉంటుంది. మా సంస్థలో రూపొందుతున్న విజయ్ దేవర కొండతో రౌడీ జనార్ధన సినిమా తీస్తున్న డైరెక్టర్ రవికిరణ్ ఇందులో వర్క్ చేస్తున్నాడు. తన స్క్రిప్ట్ ప్రీ ప్రొడక్షను ఇందులోనే జరుగుతుంది. అలాగే కొత్త వాళ్ళతో చేస్తున్న తెల్లకాగితం అనే సినిమా కూడా జరుగుతుంది. అలాగే ఒక విఎఫ్ఎక్స్ సినిమా చేయబోతున్నాం. దాని వర్క్ కూడా ఇందులోనే జరుగుతుంది. అలాగే ఒక స్క్రిప్ట్‌ని కూడా ఇందులోనే డెవలప్ చేస్తున్నాం. దీన్ని అందరికీ ఉపయోగపడేలా డెవలప్ చేస్తున్నాం. ఇది అందరికీ అందుబాటులోకి వచ్చేలాగా ప్రయత్నం చేస్తున్నాం. మా కంపెనీ కాకుండా మిగతా ప్రొడ్యూసర్స్ ప్రొడక్షన్ హౌసెస్ 'లోర్వెన్ AI కావాలనుకుంటే సంప్రదించొచ్చు. అందరికీ థాంక్యు వెరీ మచ్'అన్నారు.

**నిర్మాత అల్లు అరవింద్ మాట్లాడుతూ..** తెలంగాణ మంత్రివర్యులు శ్రీధర్‌గారికి, దర్శకులు రాఘవేంద్రరావుగారికి, ఈ వేడుకకు విచ్చేసిన అందరికీ పేరుపేరునా అభివందనం. దిల్ రాజుగారు పాతికేళ్లుగా నాకు తెలుసు. ఆయన ప్రతి దాంట్లో ముందు వరుసలో ఉంటారు. ఇప్పుడు అదే క్రమంలో ఎంటర్టైన్మెంట్ ఇండస్ట్రీలోకి ఏఐని ప్రవేశ పెట్టడంలో ముందడుగు వేశారు. సినిమా ఇండస్ట్రీకి ఎఐ ఒక కోలాబరేటరీ అని భావిస్తున్నాను. తన ప్రతిష్టాత్మకమైన కంపెనీని లోగోని లాంచ్ చేసిన అవకాశం ఇచ్చిన దిల్ రాజుగారికి ధన్యవాదాలు. సినిమా రసెస్ చూపించి రిజల్ట్ ఏమిటని ఎఐని అడగాలని వుంది' అన్నారు

**వైఘా దిల్ రాజు మాట్లాడుతూ..** లోర్వెన్ AI స్టూడియో లాంచ్ ఈవెంట్‌కి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలంగాణ ఐటి మినిస్టర్ శ్రీధర్ బాబు గారికి, ఈ వేడుకకు విచ్చేసిన అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. ఇది డ్రీమ్ కం ట్రూ మూమెంట్. మా ఇష్ట దైవం లార్డ్ వెంకటేశ్వర స్వామి పేరుతో ఈ కంపెనీకి లోర్వెన్ AI అనిపెట్టడం జరిగింది. ఈ వేడుకలో నిర్మాత టీజీ విశ్వప్రసాద్, కేఎల్ దామోదర్ ప్రసాద్, సాహు గారపాటి, ఇంద్రగంటి మోహన కృష్ణ, వేణు తదితరలు పాల్గొన్నారు.

# హిట్ 3కి ఫ్యామిలీ ఆడియన్స్ నుంచి వస్తున్న రెస్పాన్స్ చాలా సర్‌ప్రైజింగ్‌గా అనిపించింది

-డైరెక్టర్ శైలేష్ కొలను

**నేచురల్ స్టార్ నాని సెన్సేషనల్ బ్లాక్ బస్టర్ HIT: ది 3rd కేస్. శ్రీనిధి శెట్టి హీరోయిన్‌గా నటించింది. డాక్టర్ శైలేష్ కొలను దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని వాల్ పోస్టర్ సినిమా, నాని యూనానిమస్ ప్రొడక్షన్స్ బ్యానర్స్ పై ప్రశాంతి తిపిర్నేని నిర్మించారు. మే 1న పాన్ ఇండియా గ్రాండ్‌గా రిలీజ్ అయిన HIT: The 3rd Case అందరినీ ఆకట్టుకొని బ్లాక్ బస్టర్ సక్సెస్ ని అందుకొని సక్సెస్ ఫుల్‌గా రన్ అవుతోంది. ఈ సందర్భంగా డైరెక్టర్ శైలేష్ కొలను విలేకరలు సమావేశంలో సినిమా విశేషాల్ని పంచుకున్నారు.**



**నానిగారిని ఎంత వైలెంట్‌గా చూపించాలని దసరా చూసిన తర్వాత అనిపించిందా?**

హిట్ సెకండ్ పార్ట్‌లోనే నానిగారి క్యారెక్టర్ ఎలా ఉండబోతుందో చివర్లో ఒక గ్లింప్స్ లాగా చూపించా. అర్జున్ సర్కార్ ఎలా ఉంటాడో అప్పుడే ఆడియన్స్‌కి ఒక అవగాహన వచ్చింది. ఈ తరహా పాత్రకు ఎలాంటి క్యారెక్టరైజేషన్ కావాలో అలా డిజైన్ చేయడం జరిగింది. ఈ సినిమాకి ఒక టార్గెట్ ఆడియన్స్ ఉంటారని ముందు అనుకున్నాం. అయితే అర్జున్ సర్కార్ క్యారెక్టర్ లేడీస్‌కి ఎక్కువగా నచ్చడం మాకు సర్ప్రైజింగ్‌గా అనిపించింది అనిపిస్తుంది. మేమైతే ఒక టార్గెట్ ఆడియన్స్ అనుకున్నాము. మా అంచనాలకు దాటి ఆడియన్స్ వస్తున్నారు. ముఖ్యంగా థియేటర్స్‌లోకి ఫ్యామిలీస్ వచ్చేస్తున్నారు. పిల్లల్ని తీసుకురావడం లేదు. అదొక గుడ్ థింగ్.

గత రెండు రోజులుగా థియేటర్స్ విజిట్ చేస్తున్నాం. చాలామంది లేడీస్ థియేటర్స్ రావడం గమనించాం. బహుశా నానిగారిని అలాంటి డిఫరెంట్ క్యారెక్టర్జేషన్లో చూడడానికి ఒక ఎక్సైట్మెంట్ వస్తున్నారు.

**ఇంత వైలెంట్ క్యారెక్టర్ చెప్పినప్పుడు నానిగారి ఫస్ట్ రియాక్షన్ ఏంటి?**

ప్రిమైజ్ చాలా ఇంట్రెస్టింగ్‌గా ఉంది. కథ బాగా చెప్పగలిగితే అద్భుతంగా ల్యాండ్ అవుతుందని ముందే అనుకున్నాం. ఈ క్యారెక్టర్ మీద నాకు, నానిగారికి దటి నుంచి నమ్మకం వుంది. అది కరెక్ట్ ప్లేస్‌లో ల్యాండ్ అయింది. ఆడియన్స్ రెస్పాన్స్ అద్భుతంగా ఉంది.

**ఇందులో డార్క్ వెబ్‌ని ఎక్స్‌ప్లోర్ చేశారు కదా.. దాని గురించి ?**

డార్క్ వెబ్ బిగ్ ప్రాబ్లమ్ ఇన్ ఇండియా. చాలా ఇల్లీగల్ యాక్టివిటీస్ జరుగుతున్నాయి. సైబర్ డిపార్ట్మెంట్ దీనిమీద వర్క్ చేస్తోంది. ఈ సినిమా కోసం కూడా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ పోలీస్ డిపార్ట్మెంట్ వారు చాలా హెల్ప్ చేశారు. డార్క్ వెబ్ గురించి చాలా ఇన్ఫర్మేషన్ ఇచ్చారు.

**హిట్ 4లో కార్తీ గారిని ఎలా చూపించబోతున్నారు ?**

క్యారెక్టర్ ఏంటి అనేది నాకు ఐడియా ఉంది. అల్రెడీ సినిమాలో చూపించాం తనకి క్రికెట్ అంటే ఇష్టం బెట్టింగ్స్ వేస్తుంటాడు. ఆ క్యారెక్టర్ కొంచెం రూటేడ్‌గా ఉండబోతుంది. క్యారెక్టర్‌లో ఫన్ కూడా ఉంటుంది.

**రావు రమేష్ గారి గురించి?**

రావురమేష్‌గారు చాలా కైండ్. ఆయన హిట్ 2లో చేశారు. ఆ డివిజన్‌కి అయిన హెడ్ కాబట్టి ఆ క్యారెక్టర్‌నే చూపించాలి. ఆయన కథ కూడా వినకుండా ఎంత చిన్న క్యారెక్టర్ అయినా వచ్చి చేస్తానని చెప్పారు. అలాగే సముద్రఖనిగారు కూడా చిన్న క్యారెక్టర్ అయినప్పటికీ చాలా ఇంపాక్ట్ ఫుల్‌గా చేశారు. ఆయన కనిపించిన ప్రతిసారి స్క్రీన్ మీద ఒక ఇంపాక్ట్ ఉంటుంది. ఇందులో కనిపించిన ప్రతి క్యారెక్టర్ ఒక పర్పస్‌తో ఉన్నదే.

**క్లైమాక్స్‌లో కొన్ని క్యామియోస్ ఉన్నాయి కదా.. విశ్వక్‌గారిని చూపిస్తే ఎలా ఉండేది?**

కథలో ఒక క్యారెక్టర్ రావడం ఆర్గానిక్‌గా ఉండాలి. హిట్ 6 లేదా 7లో అందరి హీరోల్ని ఒక ఫ్రేమ్‌లోకి తీసుకురావాలనే ఒక ఇమేజ్ నాకు ఉంది. విశ్వక్ ని ఇంకా బిగ్గర్ కాన్వాస్ లో చూపించాలనే ఆలోచన వుంది.

**వెంకటేష్‌గారితో మరో సినిమా చేసే ఆలోచన ఉందా?**

వెంకటేష్‌గారితో మరో సినిమా చేసి ఆయనకి ఒక పెద్ద హిట్ ఇవ్వాలనే కోరిక ఉంది. ఆయన నాకు చాలా ఇష్టమైన మనిషి. సినిమా రిలీజ్ అయిన తర్వాత వెంకటేష్‌గారు నాతో ప్రతిరోజు ఫోన్లో మాట్లాడేవారు. మా అబ్బాయి ఉంటే వెంకటేష్‌గారికి ఇష్టం. మా అబ్బాయి వీడియోలు ఫోటోలు వెంకటేష్‌గారికి సెండ్ చేస్తుంటాను. ఆయన కూడా రిప్లై ఇస్తుంటారు. మా మధ్య సినిమాకి మించిన బాండింగ్ ఏర్పడింది.

**హీరోయిన్ శ్రీనిధి శెట్టి గురించి?**

నేను అనుకున్న క్యారెక్టర్‌కి శ్రీనిధిశెట్టి యాప్ట్. తను అద్భుతంగా పెర్ఫార్మ్ చేసింది. ఆమె పెర్ఫార్మెన్స్‌ని ఆడియన్స్ చాలా ఎంజాయ్ చేస్తున్నారు.

**నెక్స్ సినిమా ఇంతకంటే వైలెంట్ గా ఉంటుందా?**

హిట్ ఫ్రాంచైజీలో ఆ కథకి ఏది అవసరమో ఆ ఎలిమెంట్‌ని చేసుకుంటూ వెళ్లడం నా ఉద్దేశం. హిట్ వన్ కంప్లీట్‌గా ఇన్వెస్టిగేషన్. హిట్2 ఒక సైకో కిల్లర్ చుట్టూ నడిచే కథ. హిట్ 3 ఒక నేషనల్ లెవెల్ క్రైమ్. ప్రతి మూమెంటు విజిల్ కొట్టేలాగా ఉండాలనే ఉద్దేశంతో రాసిన సినిమా ఇది. హిట్ 4 వేరే ఎలిమెంట్స్‌తో ఉండొచ్చు.

**చాగంటి వారి వాయిస్ ఎవరి గురించి ?**

**చాగంటి గారి వాయిస్ ఓవర్ వాడడం వలన సినిమాకి ఒక ఇంట్రెస్టింగ్ టింజ్ వచ్చింది. నిజంగా క్వైట్ కాంట్రస్ట్ ఇమేజ్‌కి ఆ వాయిస్ వాడడం ఒక గూస్ బంప్ మూమెంట్. ఈ సినిమా ఐడియా చాగంటిగారికి చెప్పాను. ఆయనకి నచ్చి ఆ వాయిస్ ఇచ్చారు.**

**మిక్కీజే మేయర్ గురించి ?**

**మిక్కీ జే మేయర్ గారు ఈ సినిమాకి పర్ఫెక్ట్ బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్ చేశారు. మ్యూజిక్ చాలా ఫ్రెష్ గా ఉంటుంది. సౌండ్ ఒక కొత్త ఎక్స్పీరియన్స్ ఇచ్చింది.**

**పెహల్గామ్‌లో షూట్ చేశారు కదా..ఇప్పుడు అక్కడ ఒక దుర్ఘటన జరిగింది..ఎలా అనిపిస్తుంది ?**

పెహల్గామ్ అంటే మనసులో ఒక అందమైన అనుభూతి. మేము అక్కడ ఒక రెండు కిలోమీటర్ల దూరంలోనే కొన్ని బ్యూటిఫుల్ విజువల్స్‌ని షూట్ చేశాం. ఇలాంటి దారుణమైన ఘటన జరగడం మనసును కలిచివేసింది. ఈ ఘాతుకానికి పాల్పడిన వారిపై కఠినంగా చర్యలు తీసుకోవాలి.

**నాని గారు ప్రొడ్యూసర్, హీరో అవడం మీకు ఎంత మేరకు కలిసి వచ్చింది?**

చాలా కలిసొచ్చింది. ఆయనకి సినిమాకి ఏం కావాలో తెలుసు. నాకు హెూం బ్యానర్లు లాంటి ప్రొడక్షన్ హౌస్.

**మీ సినిమాల్లో ఇన్వెస్టిగేషన్ ప్రొసీజర్ చాలా డీటెయిల్‌గా ఉంటుంది.. దానికి కారణం?**

నేను సిడ్నీలో చదువుకుంటున్న రోజుల్లో ఒక లైబ్రరీ ఉండేది. ఖాళీ సమయంలో క్రైమ్ సంబంధించిన చాలా పుస్తకాల్ని చాలా క్షుణ్ణంగా చదువుకున్నాను. ఆ నాలెడ్జ్ ఈ డీటెయిల్‌కి ఉపయోగపడుతుందని భావిస్తున్నాను.

**మీరు ఒక డిఫరెంట్ జానర్‌లో సినిమా రాయాలని చూస్తున్నారా?**

నెక్స్ట్ మూడు నాలుగు నెలలు సిడ్నీలో కూర్చుని ఒక రొమాంటిక్ కామెడీ రాసుకోవాలని ఉంది. నా లోపల ఉన్న కామెడీని బయటికి తీసుకొచ్చి ఏదో ఒకటి రాయాలని ఉంది.



# పాంచ్ మినార్ నుంచి జాను మేరి జాను సాంగ్ రిలీజ్

**యంగ్ ట్యాలెంటెడ్ రాజ్ తరుణ్ హీరోగా రామ్ కడుముల దర్శకత్వంలో రూపొందిన క్రైమ్ కామెడీ ఎంటర్ టైనర్ 'పాంచ్ మినార్'. గోవింద రాజు ప్రజెంట్ చేస్తున్న ఈ చిత్రాన్ని కనెక్ట్ మూవీస్ LLP బ్యానర్ పై మాధవి, MSM రెడ్డి నిర్మిస్తున్నారు. ఇప్పటికే రిలీజైన ఫస్ట్ సాంగ్, టీజర్‌కి మంచి రెస్పాన్స్ వచ్చింది.**

ఈ రోజు మేకర్స్ జాను మేరి జాను సాంగ్‌ని రిలీజ్ చేశారు. స్టార్ కంపోజర్ శేఖర్ చంద్ర ఈ సాంగ్‌ని క్యాచి ట్యూన్‌గా కంపోజ్ చేశారు. వినాయక్ ఈ పాటని ఎనర్జిటిక్‌గా పాడారు. శ్రీహర్ష ఈమని రాసిన లిరిక్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సాంగ్‌లో రాజ్ తరుణ్, రాశి సింగ్ కెమిస్ట్రీ ఇంట్రస్టింగ్‌గా వుంది. ఈ సాంగ్ ఇన్స్టంట్ హిట్‌గా నిలిచింది. ఈ చిత్రంలో రాశిసింగ్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. అజయ్ ఘోష్, బ్రహ్మాజీ, శ్రీనివాస్‌రెడ్డి, నితిన్ ప్రసన్న, రవి వర్మ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి ట్యాలెంటెడ్ టెక్నిషియన్స్ పనిచేస్తున్నారు. ఆదిత్య జవ్వాది డీవోపీ కాగా ప్రవీణ్ పూడి ఎడిటర్. 'బేబీ' సురేష్ భీమగాని ఆర్ట్ డైరెక్టర్.





# నాగపూర్‌లో వరల్డ్స్ బిగ్గెస్ట్ సినిమా స్క్రీన్

## 'వేవ్స్ 2025'లో అనౌన్స్ చేసిన ఫిల్మ్ ప్రొడ్యూసర్స్ అభిషేక్ అగర్వాల్

ప్రపంచంలోనే బిగ్గెస్ట్ సినిమా స్క్రీన్‌తో నాగపూర్‌లో మొదటిసారిగా నిర్మించ బోయే ఈ సినిమా థియేటర్ భారతీయ సాంకేతిక రంగానికి ఒక మార్గదర్శకంగా నిలవనుంది. ఎంటర్ టైన్మెంట్ లో మోడరన్ ఇండియాకి ఇది ఒక గర్వకారణంగా మారబోతోంది. "వరల్డ్స్ బిగ్గెస్ట్ సినిమా స్క్రీన్ నిర్మించేందుకు అవకాశం దక్కడం నాకు గర్వకారణం. ఇండియన్ ఎంటర్ టైన్మెంట్ ప్రపంచ స్థాయిలోకి తీసుకెళ్లాలని ప్రధానిగారి లక్ష్యం. అదే ప్రేరణగా ఈ ప్రయత్నం మొదలైంది. మా విజన్‌ని అర్థం చేసుకుని ఈ కలను నిజం చేసేందుకు మమ్మల్ని నమ్మిన ముఖ్యమంత్రి ఫడ్నవీస్ గారికి నా హృదయ పూర్వక కృతజ్ఞతలు," అని అభిషేక్ అగర్వాల్ అన్నారు.

"సినిమాను మరింత గొప్పగా మార్చడమే మా UV క్రియేషన్స్ లక్ష్యం. గొప్ప సినిమాలు తీయడమే కాదు, అద్భుతమైన థియేటర్లు కూడా నిర్మించడమే మా ధ్యేయం. ప్రపంచపు అతిపెద్ద స్క్రీన్‌ని నాగపూర్‌లో నిర్మించ బోతున్నాము. మా పరిశ్రమ సామర్థ్యాలపై నమ్మకం ఉంచిన ప్రధాని మోదీ గారికి మా కృతజ్ఞతలు" అని విక్రమ్ రెడ్డి అన్నారు.

# సుమంత్ అనగనగా

## మే 15న ఈటీవీ విన్‌లో స్ట్రీమింగ్



**సుమంత్ కుమార్ లీడ్ రోల్‌లో సన్నీ సంజయ్ దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'అనగనగా'. కాజల్ చౌదరి కథానాయిక. రాకేశ్ రెడ్డి గడ్డం, రుద్రా మదిరెడ్డి నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్ మంచి బజ్ క్రియేట్ చేసింది.**

తాజాగా మేకర్స్ ఈ సినిమా స్ట్రీమింగ్ డేట్ ని అనౌన్స్ చేశారు. మే 15 నుంచి ఈ సినిమా ఈటీవీ విన్ లో స్ట్రీమింగ్ కానుంది. డైరెక్టర్ సన్నీ సంజయ్ అందరికీ కనెక్ట్ అయ్యే కథని హార్ట్ టచ్చింగ్ గా ప్రజెంట్ చేశారని ప్రమోషనల్ కంటెంట్ హామీ ఇచ్చింది. ఈ థాట్ ప్రొవొకింగ్ అండ్ హార్ట్ వార్మింగ్ మూవీ ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని అందించనుంది.

**నటీనటులు:** సుమంత్ కుమార్, కాజల్ చౌదరి, మాస్టర్ విహార్ష్, అవసరాల శ్రీనివాస్, అను హసన్, రాకేష్ రాచకొండ, B.V.S రవి, కౌముది నేమాని

# కార్తీక్ రత్నం, మ్యాగీ చేతులు మీదుగా తెరచాప టీజర్ లాంచ్

**అనన్య క్రియేషన్స్ బ్యానర్ పై కైలాష్ దుర్గం నిర్మాతగా జోయల్ జార్జ్ రచనా దర్శకత్వంలో ప్రేక్షకుల ముందుకు రానున్న చిత్రం తెరచాప. నవీన్ రాజ్ శంకరపు, పూజ సుహాసిని, స్రీలు ముఖ్యపాత్రలో నటిస్తూ రాజీవ్ కనకాల, పృథ్వీరాజ్, జగదీష్ ప్రతాప్ బండారి, రాఖి, నాగ మహేష్, ఫిష్ వెంకట్, అశోక్, నాగి, అప్పారావు, రైసింగ్ రాజు, రాజేష్ భూపతి తదితరులు ఈ చిత్రంలో కీలకపాత్ర పోషించారు. అజీమ్, వెంకట్ సినిమాటోగ్రాఫర్లుగా పనిచేసిన ఈ చిత్రానికి ప్రజల క్రిష్, ఎం ఎల్ రాజా సంగీతాన్ని అందించారు. కాగా హైదరాబాదులోని ప్రసాద్ ల్యాబ్లో హీరో కార్తీక్ రత్నం, హరికథ దర్శకుడు మ్యాగీ చేతుల మీదగా ఈ చిత్ర టీజర్ లాంచ్ చేయడం జరిగింది.**



**ఈ సందర్భంగా హరికథ దర్శకుడు మ్యాగి మాట్లాడుతూ...** " పృథ్వి గారికి నమస్కారం. ఈ సినిమా టీం గురించి నాకు పెద్దగా తెలీదు, కానీ వీళ్ళు పెట్టిన ఎఫోర్ట్స్ నేను టీజర్‌లో చూశాను. సినిమాలో మంచి కంటెంట్ ఉంది. కచ్చితంగా ఈ సినిమా హిట్ అవుతుందని నాకు నమ్మకం ఉంది." అని అన్నారు.


**నటుడు 30 ఇయర్స్ పృథ్వి గారు మాట్లాడుతూ...** "తెరచాప ఒక అద్భుతమైన సినిమా. నవీన్‌ని చూస్తుంటే తమిళ హీరో విక్రమ్ గుర్తొస్తున్నాడు. ఆయన సినిమా కోసం ఎంత కష్టపడతాడో నవీన్ కూడా అంతే కష్టపడుతున్నాడు. కచ్చితంగా ఇతను మన టాలీవుడ్ కి విక్రమ్ లాంటి హీరో అవుతాడు. ఈ సినిమా కోసం నవీన్ చాలా కష్టపడ్డాడు. అతన్ని చాలా అభినందించాలి. రాత్రి పగలు కష్టపడ్డాడు. తన ఆరోగ్యాన్ని కూడా లెక్క చెయ్యలేదు. అతను ఈ సినిమా కోసం చాలా కష్టపడి ఆసుపత్రిపాలు కూడా అయ్యాడంటే అర్థం చేసుకోండి. నిజంగా అతన్ని కష్టాన్ని అభినందించాలి. తన ఎఫర్ట్స్ మామూలు ఎఫర్ట్స్ కాదు.అతని కష్టానికి తగ్గ ప్రతిఫలం కచ్చితంగా దక్కాలని మనసారా కోరుకుంటున్నా" అని అన్నారు.

**డైరెక్టర్ జోయెల్ జార్జ్ మాట్లాడుతూ..** "ఈ సినిమాని మంచి మాస్ సినిమాగా తీసాం. అలాగే ఇందులో కొంచెం తమిళ నేపథ్యం కూడా ఉంటుంది. ఇందుకు సంబంధించి రిఫరెన్స్‌లు కూడా సినిమాలో మీరు చూడవచ్చు. ఈ సినిమా కోసం మా నటులు, టెక్నీషియన్స్ చాలా కష్టపడ్డారు. వాళ్ళ సహకారం లేకుంటే ఈ సినిమా ఇంత అద్భుతంగా వచ్చుండేది కాదు. మంచి ఔట్ పుట్ వచ్చింది. కచ్చితంగా ఈ సినిమా ప్రేక్షకులకు నచ్చుతుందని ఆశిస్తున్నా" అని అన్నారు.

**ప్రొడ్యూసర్ కైలాష్ దుర్గం మాట్లాడుతూ..** ముందుగా మా సినిమాని ఎంకరేజ్ చెయ్యడానికి వచ్చిన మీడియా వారికి, అందరికి కృతజ్ఞతలు.. నాకు ఇదే కొత్త. సినిమా రంగంలో ఇదే ఫస్ట్ టైం. ఈ సినిమా మీద నాకు నమ్మకం ఉంది. కచ్చితంగా ఈ సినిమాతో హిట్ కొడతాం" అని అన్నారు.

**హీరో నవీన్ మాట్లాడుతూ..** ఈ సినిమా గురించి మాట్లాడే ముందు కాశ్మీర్ ఉగ్రదాడి గురించి మాట్లాడాలి. ఎందుకంటే దాని గురించి మాట్లాడే అవకాశం నాకు ఇప్పుడే వచ్చింది. నిజంగా ఆ ఘటన నన్ను బాధించింది. చాలా కోపంగా కూడా ఉన్నాను. ఈసారి మన అధికారులు పాకిస్తాన్ తీవ్రవాదులపై చేసే దాడి వాళ్ళు కలలో కూడా మర్చిపోకూడదని కోరుకుంటున్నా.. ఇక సినిమా విషయానికి వస్తే.. నాపై నమ్మకంతో ఈ సినిమా మీద 3 కోట్లు ఖర్చు పెట్టారు. ఈ సినిమా కచ్చితంగా పెద్ద హిట్ అవుతుంది. చాలా మంచి ఔట్ పుట్ వచ్చింది. తప్పకుండా మీకు నచ్చుతుంది. " అని అన్నారు.

**నటుడు కార్తీక్ రత్నం మాట్లాడుతూ...** "తెరచాప చిత్ర టీజర్ చాలా బాగుంది. నాకు లేటుగా తెలియడంతో వేరే పని ఉన్నప్పటికీ నవీన్ కోసం ఇక్కడికి వచ్చాను. నవీన్ రాజ్ కు నేను ఎంతో సపోర్ట్‌గా నిలుస్తాను. దర్శకుడి మేకింగ్ అలాగే బిజిఎం ఇంకా సంగీతం చాలా అద్భుతంగా ఉన్నాయి. చిత్ర బృందం అందరికి బెస్ట్ విషెస్ తెలుపుతున్నాను" అన్నారు.


ELRED KUMAR
PRESENTS
SOORI IN & AS
SUHAS
మండాడి
WRITTEN & DIRECTED BY
MATHIMARAN PUGAZHENDHI
TSUNAMI RIDERS
A GV PRAKASH KUMAR MUSICAL
CINEMATOGRAPHER S R KATHIR ISC EDITOR PRADEEP E RAGAV PRODUCTION DESIGNER D R K KIRAN STUNT COORDINATOR PETER HEIN SOUND DESIGN PRATHAP
VFX HEAD R HARIHARA SUTHAN COSTUME DESIGNER DINESH MANOHARAN ADDITIONAL WRITING R MOHANAVASANTHAN, THIRAL SANKAR DANCE CHOREOGRAPHER AZAR
STILLS G ANAND KUMAR MAKEUP N SAKTHIVEL COSTUMER NAGU PUBLICITY DESIGN AESTHETIC KUNJAMMA PRO REKHA, SAI SATISH
PRODUCTION EXECUTIVE S P CHOKKALINGAM EXECUTIVE PRODUCER G MAGESH CO PRODUCER V MANIKANDAN
CREATIVE PRODUCER VETRI MAARAN
PRODUCED BY ELRED KUMAR

# #సింగిల్ సమ్మర్ రొమాంటిక్ కామెడీ ఆఫ్ ద ఇయర్

కింగ్ ఆఫ్ ఎంటర్టైన్మెంట్ శ్రీ విష్ణు ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ గీతా ఆర్ట్స్ బ్యానర్ లో హెూల్సమ్ ఎంటర్‌టైనర్ #సింగిల్‌తో అలరించబోతున్నారు. ఈ చిత్రంలో కేతిక శర్మ, ఇవానా కథానాయికలుగా నటించారు, వెన్నెల కిషోర్ కీలక పాత్ర పోషించారు. ఈ చిత్రానికి కార్తీక్ రాజు దర్శకత్వం వహించారు. గీతా ఆర్ట్స్ మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ సమర్పణలో కళ్యా ఫిల్మ్స్‌తో కలిసి చిత్రాన్ని విద్యా కొప్పినీడి, భాను ప్రతాప, రియాజ్ చౌదరి నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్ ట్రైలర్ పాటలు సినిమాపై హ్యూజ్ బజ్ క్రియేట్ చేశాయి. #సింగిల్ మే 9న థియేటర్లలోకి రానుంది. ఈ సందర్భంగా హీరోయిన్ కేతిక శర్మ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

**ఈ ప్రాజెక్టు లోకి ఎలా వచ్చారు ? గీతా ఆర్ట్స్‌లో వర్క్ చేయడం ఎలా అనిపించింది ?**

గీతా ఆర్ట్స్ సంస్థలో వర్క్ చేయాలని ఎప్పటినుంచో నా కోరిక. అల్లుఅరవింద్‌గారు ఒక సినిమాని ప్రజెంట్ చేస్తుంటా రంటే కచ్చితంగా ఆ సినిమాలో అద్భుతమైనటువంటి కంటెంట్ ఉంటుంది. ఈ సినిమా గురించి నాకు కాల్ వచ్చినప్పుడు ఫైనల్ గా గీత ఆర్ట్స్‌లో వర్క్ చేస్తున్నాననే ఆనందం కలిగింది. కథ విన్నప్పుడు చాలా ఎంజాయ్ చేశాను. ఇది వెరీ ఫన్ ఫిల్డ్ ఫిలిం. పర్ఫెక్ట్ స్టార్ కాస్ట్‌తో వస్తున్న వెరీగుడ్ ఎంటర్టైనర్.

**ఈ సినిమాలో మీ క్యారెక్టర్ ఎలా ఉండబోతుంది?**

ఈ సినిమాలో పూర్వా అనే క్యారెక్టర్‌లో కనిపిస్తాను. తను వెరీ ఇండి పెండెంట్, ప్రాక్టికల్ గర్ల్. ఈ కథలో ఎమోషన్ నా క్యారెక్టర్ ద్వారానే వస్తుంది. కొన్ని సీరియస్ ఎలిమెంట్స్ ఉన్నప్పటికీ ఇది అవుట్ అండ్ అవుట్ రొమాంటిక్ కామెడీ ఎంటర్టైనర్. ఈ సినిమా లవ్‌స్టోరీ కూడా చాలా ఇంట్రెస్టింగ్‌గా ఉంటుంది. నా క్యారెక్టర్ వెరీ రిలేటబుల్‌గా ఉంటుంది.



**శ్రీ విష్ణు గారితో వర్క్ చేయడం ఎలా అనిపించింది?**

శ్రీవిష్ణుగారు వండర్ఫుల్ పర్సన్ చాలా సింపుల్, చాలా హంబుల్‌గా ఉంటారు. యాక్టింగ్‌లో కూడా చాలా సపోర్ట్ చేశారు. శ్రీవిష్ణుగారి కామెడీ టైమింగ్ చాలా యూనిక్‌గాఉంటుంది. ఆయన స్పాట్లో డైలాగ్స్ ఇంప్రవైజ్ చేసేస్తుంటారు. ఆయన పర్ఫార్మెన్స్ చాలా స్పాంటేనియస్‌గా ఉంటుంది. ఆయనతో వర్క్ చేయడం రియల్లీ గ్రేట్ ఎక్స్పీరియన్స్.

**ఇవానాతో వర్క్ చేయడం ఎలా అనిపించింది?**

ఇవానా వెరీ బ్యూటిఫుల్ అండ్ గర్ల్. ఆన్ స్క్రీన్‌లో మా మధ్య ఒకటి రెండు సీన్స్ ఉన్నాయి. అయితే ఆఫ్ స్క్రీన్‌లో మేము చాలా మంచి ఫ్రెండ్స్ అయ్యాం. తను చాలా పాజిటివ్ పర్సన్.

**రాబిన్ వుడ్ లో మీరు చేసిన అదిదా సర్ప్రైజ్ పాట వైరల్ అయింది.. మరి ఇందులో అలాంటి డాన్స్ నెంబరు ఉందా ?**

అదిదా సర్ప్రైజ్ పాట వైరల్ కావడం చాలా హ్యాపీనెస్‌ని ఇచ్చింది. సింగిల్‌లో అలాంటి డాన్సింగ్ నెంబర్ ఏమీ లేదు. ఇది అవుట్ అండ్ అవుట్ ఫన్ ఫిల్డ్ ఎంటర్టైనర్. వెల్ ప్యాకెజ్ సూపర్ ఎంటర్టైనింగ్ ఫిలిం. సినిమా చూస్తున్నంత సేపు మనస్ఫూర్తిగా నవ్వుకుంటారు .

**డైరెక్టర్ కార్తీక్ రాజు గారి గురించి**

కార్తీక్ గారు వెరీ ఫ్యాషనైట్ ఫిలిం మేకర్. ఆయనకి చాలా క్లియర్ విజన్ ఉంది. ఆయనకు ఏం కావాలో క్లారిటీ ఉంటుంది. ఈ సినిమాని హైలీ ఎంటర్టైనింగ్ మూవీగా తీర్చిదిద్దారు. ఆయన సెట్లో అందర్నీ చాలా కంఫర్టబుల్‌గా చూసుకుంటారు.

**మీ కెరీర్ పట్ల ఆనందంగా ఉన్నారా ?**

నా కెరీర్ పట్ల చాలా ఆనందంగా ఉన్నాను. గెలుపోటములో మన చేతిలో ఉండవు. వర్క్ చేయడం ఒక్కటే మన చేతిలో ఉంటుంది. రిజల్ట్స్ గురించి ఆలోచించకుండా నేనెప్పుడూ కెరీర్‌ని సెలబ్రేట్ చేసుకోవాలనే చూస్తుంటాను. నిజంగా ఒక నటిగా కొనసాగడం అదృష్టంగా భావిస్తాను.

**మీకు ఏదైనా డ్రీమ్ రోల్ ఉందా**

గీత ఆర్ట్స్‌లో రాబోతున్న రష్మిక మందన గారి గర్ల్ ఫ్రెండ్ సినిమాలో లాంటి సినిమా చేయాలని ఉంది. అందులో రష్మిక గారి క్యారెక్టర్ వెరీ బ్యూటిఫుల్. అలాంటి క్యారెక్టర్ చేయడం నా డ్రీమ్. అలాగే సాయి పల్లవి గారు, కీర్తి సురేష్ గారు చేస్తున్నట్లు పెర్ఫార్మెన్స్ ఓరియంటెడ్ రోల్స్ కూడా చేయాలని ఉంది.

**ఈ సినిమా చేస్తున్నప్పుడు కష్టమైన సీన్ ఏదైనా అనిపించిందా?**

కామెడీ చాలా డిఫికల్ట్. కామెడీ చేయడం అంత ఈజీ కాదు. ఇందులో ఇంటర్వెల్ బ్యాంగ్ నాకు చాలా ఛాలెంజింగ్‌గా అనిపించింది. శ్రీ విష్ణుగారి టైమింగ్ మ్యాచ్ చేయడం వెరీ డిఫికల్ట్.

**కొత్తగా చేస్తున్న ప్రాజెక్ట్స్ గురించి?**

హిందీలో ఒక సినిమా చేస్తున్నాను. అలాగే తమిళ్ తెలుగు బైలింగ్వల్ ఒకటి చేస్తున్నాను. ఇంకొన్ని ప్రాజెక్ట్స్ ఉన్నాయి, అవి మేకర్స్ రివిల్ చేస్తారు.

సింగిల్ గురించి ఆడియన్స్ కి ఏం చెప్తారు?

సింగిల్ మే 9న రిలీజ్ అవుతుంది. అందరూ ఫ్యామిలీతో కలిసి థియేటర్స్‌కి రండి. ఇది సమ్మర్ రొమాంటిక్ కామెడీ ఆఫ్ ద ఇయర్. ప్రేక్షకులకి కావలసిన నవ్వులు పంచే సినిమా.

# #సింగిల్ హిలేరియస్ ఫన్‌తో పాటు మంచి ఎమోషన్ ఉన్న మూవీ

## - డైరెక్టర్ కార్తీక్ రాజు

కింగ్ ఆఫ్ ఎంటర్టైన్మెంట్ శ్రీ విష్ణు ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ గీతా ఆర్ట్స్ బ్యానర్ లో హెూల్సమ్ ఎంటర్‌టైనర్ #సింగిల్‌తో అలరించబోతున్నారు. ఈ చిత్రంలో కేతిక శర్మ, ఇవానా కథానాయికలుగా నటించారు, వెన్నెల కిషోర్ కీలక పాత్ర పోషించారు. ఈ చిత్రానికి కార్తీక్ రాజు దర్శకత్వం వహించారు. గీతా ఆర్ట్స్ మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ సమర్పణలో కళ్యా ఫిల్మ్స్‌తో కలిసి చిత్రాన్ని విద్యా కొప్పినీడి, భాను ప్రతాప, రియాజ్ చౌదరి నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్ ట్రైలర్ పాటలు సినిమాపై హ్యూజ్ బజ్ క్రియేట్ చేశాయి. #సింగిల్ మే 9న థియేటర్లలోకి రానుంది. ఈ సందర్భంగా డైరెక్టర్ కార్తీక్ రాజు విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

**మీ సినిమాలు హారర్ యాక్షన్ టచ్ తో ఉంటాయి కదా,.. సింగిల్ లాంటి లవ్ ఫన్ మూవీ చేయడం ఎలా అనిపించింది?**

నా ఫస్ట్ తమిళ్ సినిమా కామెడీ ఎంటర్టైనర్. ఎస్పీబీ గారు ప్రొడ్యూస్ చేశారు. బేసిగ్గా నేను వీఎఫ్ఎక్స్ సూపర్వైజర్ ని. పోకిరి, ఒక్కడు, వర్షం, అతడు, సైనికుడు ఇలా చాలా పెద్ద తెలుగు సినిమాలకి వర్క్ చేశాను. అప్పుడే సినిమా డైరెక్షన్ పై ఆసక్తి ఏర్పడింది. సందీప్ కిషన్ గారితో నిను వీడని నీడను సినిమా చేశాను.

**ఈ కథ శ్రీ విష్ణు గారికి ఎప్పుడు చెప్పారు ?**

కోవిడ్ సమయంలో ఈ కథని శ్రీవిష్ణుగారికి చెప్పాను. అప్పుడాయన బ్రోచేవారెవరు చేశారు. ఆ సినిమా నాకు చాలా ఇష్టం. ఆయన కథ చెప్పిన తర్వాత మేము చాలా మాట్లాడుకున్నాం. తర్వాత 2023లో ఈ కథని గీతాఆర్ట్స్‌లో చెప్పాను. వాళ్లకు కూడా చాలా నచ్చింది. అలా ఈ సినిమా జర్నీ స్టార్ట్ అయింది. నేను శ్రీవిష్ణుగారి నటించిన సినిమాలన్నీ చూశాను. విష్ణుగారి బాడీ లాంగ్వేజ్ టైమింగ్ చాలా యూనిక్ గా ఉంటుంది. ఈ సినిమాలో కూడా ఆయన్ని ఒక సెపరేట్ బాడీ లాంగ్వేజ్ టైమింగ్ తో ఆడియన్స్ చూస్తారు. సినిమా ఫుల్ ఫన్ మూడ్ లో ఉంటుంది. అలాగే ఈ సినిమాలో వెన్నెల కిషోర్ గారి క్యారెక్టర్ కూడా చాలా ఇంపార్టెంట్ వుంది. 90% ఆఫ్ స్టోరీలో ఆయన క్యారెక్టర్ ఉంటుంది. వాళ్ళ ఇద్దరి ఫన్ ని ఆడియన్స్ చాలా ఎంజాయ్ చేస్తారు.

**కేతిక, ఇవానా గురించి?**

ఇవానా, కేతిక ఇద్దరు అద్భుతమైన యాక్టర్స్. లవ్ టుడే సినిమా చూసినప్పుడు ఇవాళ పర్ఫార్మెన్స్ నాకు చాలా నచ్చింది ఇందులో కూడా తన పర్ఫార్మెన్స్ క్యూట్ గా ఉంటుంది. కేతికే కూడా తన పాత్రని అద్భుతంగా చేసింది. ఈ కథలో ఇద్దరి క్యారెక్టర్స్ ఈక్వల్ గా ఉంటాయి.

**గీతా ఆర్ట్స్ గురించి ?**

గీతా ఆర్ట్స్ లో వర్క్ చేయడం నా అదృష్టంగా భావిస్తున్నాను. సినిమాకి కావలసిన ప్రతిదీ ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా సమకూర్చారు. చాలా ఎంజాయ్ చేస్తూ ఈ ప్రాజెక్టుని చేశాం.

**రైటర్స్ భాను నందు గురించి?**

నేను తమిళ్లో ఈ కథని చెప్పాను. నేను రాసుకున్నప్పుడు డైలాగ్స్ తమిళ్ స్టైల్ లో ఉన్నాయి. వాటిని తెలుగుకి తగ్గట్టుగా మార్చడం కోసం భాను నందుతో కలసి వర్క్ చేయడం జరిగింది. డైలాగ్స్ చాలా ఫన్ ఫుల్ గా ఉంటాయి. శ్రీ విష్ణు గారు డబ్బింగ్ లో చాలా ఫన్ యాడ్ చేశారు. స్క్రిప్టు 60% ఉంటే ఆయన 100% ఎలివేట్ చేశారు.

**సింగిల్ మ్యూజిక్ గురించి ?**

విశాల్ చంద్రశేఖర్ బ్యూటిఫుల్ మ్యూజిక్ ఇచ్చారు. ఇందులో పాటలన్నీ కథకు తగ్గట్టుగానే ఉంటాయి. ఆడియన్స్ సాంగ్స్ ని చాలా ఎంజాయ్ చేస్తారు

**సింగిల్ లో ఫన్ తో పాటు ఎమోషన్ ఉందా ?**

ఇది వెరీ సెంటిమెంటల్ స్టోరీ. ఇందులో ఒక ఎమోషనల్ సీక్వెన్స్ ఉంది. రాజేంద్రప్రసాద్ గారితో వచ్చే సీక్వెన్స్ చాలా ఎమోషనల్ గా ఉంటుంది. అది నాకు చాలా ఇష్టం. రాజేంద్రప్రసాద్‌గారు లాంటి సీనియర్ యాక్టర్ తో వర్క్ చేయడం చాలా ఆనందం ఇచ్చింది.

**ఒక తమిళ్ డైరెక్టర్ గా తెలుగులో సినిమా చేయడం ఎలా అనిపిస్తుంది ?**

ఇక్కడ ఎలాంటి సమస్య లేదు ఇక్కడ ఆర్టిస్టులు అందరు కూడా చక్కని తమిళ్ మాట్లాడుతారు. చాలా కంఫర్టబుల్ గా చూసుకుంటారు. నాకు తెలుగు అర్థం అవుతుంది. మా నాన్నగారు తెలుగే. మేము నెల్లూరు నుంచి తమిళనాడులో సెటిల్ అయ్యాం.

**సింగిల్ కి సీక్వెల్ ఉంటుందా?**

ఆలోచన అయితే ఉంది. దీంతోపాటు శ్రీ విష్ణుగారి కోసం ఒక రెండు మూడు కథలు నా దగ్గర ఉన్నాయి. ఆయనతో వర్క్ చేయడం నాకు చాలా ఇష్టం. ఆయన బాడీ లాంగ్వేజ్ టైమింగ్ నాకు చాలా ఇష్టం. ఆయనతో మళ్ళీ మళ్ళీ కలిసి పనిచేయాలని ఉంది.



# గీతా ఆర్ట్స్ బ్యానర్ ద్వారా తెలుగులో పరిచయం కావడం నా అదృష్టం

## - హీరోయిన్ ఇవానా

కింగ్ ఆఫ్ ఎంటర్టైన్మెంట్ శ్రీ విష్ణు ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ గీతా ఆర్ట్స్ బ్యానర్ లో హెూల్సమ్ ఎంటర్‌టైనర్ #సింగిల్‌తో అలరించబోతున్నారు. ఈ చిత్రంలో కేతిక శర్మ, ఇవానా కథానాయికలుగా నటించారు, వెన్నెలకిషోర్ కీలక పాత్ర పోషించారు. ఈ చిత్రానికి కార్తీక్ రాజు దర్శకత్వం వహించారు. గీతా ఆర్ట్స్ మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ సమర్పణలో కళ్యా ఫిల్మ్స్‌తో కలిసి చిత్రాన్ని విద్యా కొప్పినీడి, భాను ప్రతాప, రియాజ్ చౌదరి నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్ ట్రైలర్ పాటలు సినిమాపై హ్యూజ్ బజ్ క్రియేట్ చేశాయి. #సింగిల్ మే 9న థియేటర్లలోకి రానుంది. ఈ సందర్భంగా హీరోయిన్ ఇవానా విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

**ఈ ప్రాజెక్టులోకి ఎలా వచ్చారు?**

డైరెక్టర్ కార్తీక్‌గారు ఒకరోజు కాల్ చేసి ఈ సినిమా గురించి చెప్పారు. కథ విన్నాను. చాలా నచ్చింది. శ్రీవిష్ణుగారు. వెన్నెలకిషోర్‌గారు, కేతికగారు ఇలా చాలా అద్భుతమైనటువంటి నటులు ఉన్నారు. గీత ఆర్ట్స్ లాంటి గొప్ప సంస్థ ఉంది. నేను తెలుగులోకి రావడానికి ఇదే యాప్ట్ అనిపించి చేశాను.

**ఈ సినిమాలో మీ క్యారెక్టర్ ఎలా ఉంటుంది?**

ఇందులో హరిణి అనే పాత్రలో కనిపిస్తాను. నాది చాలా జోవియల్ అండ్ ప్లజెంట్ క్యారెక్టర్. హరిణి డాన్సర్. తన క్యారెక్టర్‌లో చాలా ఎమోషన్ ఉంటుంది. ఫ్యామిలీ అటాచ్మెంట్ ఉంటుంది. తాను ఎవరినైనా ఇష్టపడితే వాళ్లకోసం ఏదైనా చేయడానికి సిద్ధపడుతుంది. ఈ క్యారెక్టర్‌ని ప్లే చేయడం చాలా ఎంజాయ్ చేశాను. ఈ సినిమా కోసం తెలుగు నేర్చుకోవడానికి చాలా ప్రయత్నించాను. నా కోయాక్టర్స్ చాలా హెల్ప్ చేశారు. నేను సెట్స్‌లో తెలుగులో మాట్లాడడానికి ప్రయత్నించేదాన్ని. తెలుగు బ్యూటిఫుల్ లాంగ్వేజ్. శ్రీవిష్ణుగారు తెలుగుని చాలా స్పీడ్‌గా మాట్లాడుతారు. ఆయన మాట్లాడుతున్నప్పుడు నాకు మొదట్లో అర్థమయ్యేది కాదు. తర్వాత మెల్లమెల్లగా అలవాటు పడ్డాను. ఆయన చాలా సపోర్ట్ చేశారు.

**ఇది ఎలాంటి సినిమా ?**

ఇది చాలా ఫన్ మూవీ, ఫ్యామిలీ అందరితో కలిసి థియేటర్స్‌లో చాలా ఎంజాయ్ చేయొచ్చు. లాఫ్ రైడ్‌లా ఉంటుంది. ఇది నా ఫస్ట్ తెలుగు సినిమా. కచ్చితంగా చాలా మంచి స్టార్ట్ అవుతుందని భావిస్తున్నాను.ఈ సినిమా నా కెరియర్‌లో చాలా స్పెషల్ ప్లేస్ ఉంటుంది. నాకు డాన్స్ అంటే చాలా ఇష్టం. నా క్యారెక్టర్ డాన్సర్ అని తెలిసినప్పుడు చాలా ఆనందంగా అనిపించింది. ఇది అందరికీ కనెక్ట్ అయ్యే సబ్జెక్టు. ఈ సినిమాలో నా క్యారెక్టర్ విన్న వెంటనే నాకు చాలా ఎక్సైటింగ్ అనిపించింది ఆ ఎక్సైట్‌మెంట్ ఆడియన్స్‌లో కూడా ఉంటుందని నా నమ్మకం.

**మీరు ప్రెస్‌మీట్‌కి వచ్చినప్పుడు అందరూ బుజ్జి కన్నా అని పిలవడం ఎలా అనిపించింది?**

చాలా ఆనందంగా అనిపించింది. అది లవ్‌టుడే సినిమాలో నా క్యారెక్టర్. ఆ క్యారెక్టర్ పేరుతో ఆడియన్స్ నన్ను పిలవడం చాలా ఆనందాన్నిచ్చింది. ఒక క్యారెక్టర్ పేరుని గుర్తుపెట్టుకుని పిలవడం కంటే ఒక నటికి అంతకంటే ఆనందం మరొకటి ఉండదు.

**శ్రీవిష్ణుగారితో వర్క్ చేయడం ఎలా అనిపించింది**

శ్రీవిష్ణుగారు చాలా కూల్ పర్సన్. ఆయన చాలా సైలెంట్‌గా ఉంటారు. కాస్త ఇంట్రోవర్ట్ అనిపిస్తారు. కానీ కిషోర్‌గారితో కలిసినప్పుడు మాత్రం చాలా హిలేరియస్‌గా ఉంటారు. శ్రీవిష్ణుగారు నాకు డైలాగ్స్ రాసి ఇవ్వడం వెరీ మెమరీబల్ ఎక్స్పీరియన్స్. అలాగే కేతికశర్మగారితో కూడా వర్క్ చేయడం వెరీ ఫన్ ఎక్స్పీరియన్స్.

**గీత ఆర్ట్స్‌లో వర్క్ చేయడం ఎలా అనిపించింది?**

గీత ఆర్ట్స్ వెరీ పాపులర్ బిగ్ ప్రొడక్షన్ కంపెనీ. అలాంటి ఒక ప్రతిష్టాత్మకమైనటువంటి సంస్థలో నా తొలి తెలుగు సినిమా కావడం చాలా ఆనందాన్ని ఇచ్చింది.

**డైరెక్టర్ కార్తీక్ గారి గురించి ?**

కార్తీక్‌గారు తమిళ్ పర్సన్. ఆయనతో నేను తమిళ్‌నే మాట్లాడేదాన్ని. చాలా కంఫర్టబుల్‌గా ఉండేది. ఆయన చాలా క్లియర్ విజన్ ఉన్న డైరెక్టర్. ఆయనతో వర్క్ చేయడం రియల్లీ వండర్ఫుల్ ఎక్స్పీరియన్స్.

**సినిమా మ్యూజిక్ గురించి?**

సినిమాలో చాలా బ్యూటిఫుల్ సాంగ్స్ ఉన్నాయి. ఇప్పటికే రిలీజైన రెండు పాటలు చాలా మంచి రెస్పాన్స్ తెచ్చుకున్నాయి. మిగిలిన పాటలు కూడా చాలా బ్యూటిఫుల్‌గా ఉండబోతున్నాయి. మ్యూజిక్‌కి ఈ సినిమాలో చాలా స్పెషల్ ప్లేస్ ఉంది.

**ఈ సినిమాలో మీ క్యారెక్టర్‌కి ఎలాంటి సిమిలారిటీస్ ఉన్నాయి?**

హరిణి డాన్సర్. నాకు కూడా డాన్స్ అంటే చాలా ఇష్టం. ఈ సినిమాలో తన క్యారెక్టర్ డాన్స్ అని తెలిసిన తర్వాత మళ్లీ డాన్స్ క్లాసెస్‌కి వెళ్లి ప్రాక్టీస్ చేశాను నేను భరతనాట్యం నేర్చుకున్నాను.

**మీకు డ్రీమ్ రోల్, జోనర్ ఏమైనా ఉందా ?**

ప్రత్యేకంగా ఏమీ లేదు. నేను చెల్లిగా, ప్రియురాలిగా ఇలాంటి పాత్రలు చేశాను. రాబోయే సినిమాల్లో కూడా జీవితానికి సంబంధించి పాత్రలు, రియల్‌లైఫ్‌కి రిలేటబుల్‌గా ఉండే క్యారెక్టర్స్ చేయాలని ఉంది.

**మీరు చైల్డ్ ఆర్టిస్ట్‌గా కెరీర్ స్టార్ట్ చేశారు కదా ?**

అవును, అయితే సినిమాలని సీరియస్‌గా తీసుకున్నది మాత్రం లవ్ టుడే తర్వాతే. చదువు ముందుగా పూర్తి చేయాలనేది నా ఉద్దేశం. ఇప్పుడు కూడా మాస్టర్స్ చేస్తున్నాను.

**మీ నెక్స్ట్ ప్రాజెక్ట్స్ ఏమిటి**

తమిళ్‌తో పాటు తెలుగులో సినిమాలు చేస్తున్నాను.



కింగ్ ఆఫ్ ఎంటర్టైన్మెంట్ శ్రీవిష్ణు ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ గీతా ఆర్ట్స్ బ్యానర్‌లో హెూల్సమ్ ఎంటర్‌టైనర్ #సింగిల్‌తో అలరించబోతున్నారు. ఈ చిత్రంలో కేతికశర్మ, ఇవానా కథానాయికలుగా నటించారు, వెన్నెలకిషోర్ కీలక పాత్ర పోషించారు. ఈ చిత్రానికి కార్తీక్ రాజు దర్శకత్వం వహించారు. గీతా ఆర్ట్స్ మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ సమర్పణలో కళ్యా ఫిల్మ్స్‌తో కలిసి చిత్రాన్ని విద్యా కొప్పినీడి, భాను ప్రతాప, రియాజ్‌చౌదరి నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్ ట్రైలర్ పాటలు సినిమాపై హ్యూజ్ బజ్ క్రియేట్ చేశాయి. చసింగిల్ మే 9న థియేటర్లలోకి రానుంది. ఈ సందర్భంగా హీరో శ్రీవిష్ణు విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.



# #సింగిల్ ఆడియన్స్‌ని నవ్వించాలనే ఉద్దేశంతో తీసిన సినిమా



- హీరో శ్రీ విష్ణు

అందరికీ నమస్కారం. మీ అందరినీ కలవడం చాలా ఆనందంగా ఉంది. మే 9న సింగిల్ సినిమా రిలీజ్ కాబోతుంది. మొదటి నుంచి చివరి వరకు ప్రేక్షకుల్ని నవ్వించాలనే ఉద్దే శంతో తీసిన సినిమా ఇది. కొత్త కథ, స్క్రీన్‌ప్లే ఉంటుంది. బ్యూటిఫుల్ లవ్ స్టోరీ. ఇంటర్వెల్ క్లైమాక్స్ కొత్తగా ఉంటాయి. అన్ని సన్నివేశాలు కూడా మనల్ని మనం రిలేట్ చేసు కునేలా ఉంటాయి. యంగ్స్టర్స్ అందరికీ చాలా బాగా కనెక్ట్ అవుతుంది. అలాగే ఫ్యామిలీస్ కూడా హ్యాపీగా సినిమా చూడొ చ్చు. మేము అనుకున్నది స్క్రీన్ మీదకి చాలా అద్భుతంగా వచ్చింది. ఆడియన్స్ సినిమా చూసి మనస్ఫూర్తిగా ఎంజాయ్ చేస్తారని కోరుకుంటున్నాను. గీతా ఆర్ట్స్‌లో వర్క్ చేయడం అదృష్టంగా భావిస్తున్నాను. నేను ఎప్పటినుంచో గీతా ఆర్ట్స్‌లో చేయాలి. లక్కీగా ఈ సినిమా కుదిరింది 100% కాన్ఫిడెన్స్ ఉన్న జోనర్ ఇది. ఈ జోనర్‌లో గీత ఆర్ట్స్‌తో చేయడం వెరీ వెరీ హ్యాపీ. డైరెక్టర్ కార్తీక్ రాజు గారితో నాకు టూ ఇయర్స్ ట్రావెల్ ఉంది. చాలా మంచి టీం తో కలిసి సినిమా చేశాం. సినిమా చూసి అందరూ హ్యాపీగా నవ్వుకుంటారని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. ఇప్పటివరకు విడుదలైన టీజర్ ట్రైలర్ పాటలకి చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది. ప్రమోషన్స్ కూడా చాలా పాజిటివ్‌గా ఉన్నాయి. ఇదంతా టీమ్ ఎఫర్ట్ అని భావిస్తున్నాను.

**డైరెక్టర్ కార్తీక్ రాజుగారు ఈ సినిమా కథ చెప్పినప్పుడు.. ఫైనల్ అవుట్ చూసుకున్నాక మీకు ఎలా అనిపించింది?**

కథ చెప్పినప్పుడు చాలా మంచి ఎంటర్టైనర్ అవుతుందని నమ్మకం కలిగింది. ఫైనల్‌గా సినిమా చూసుకున్న తర్వాత చాలా పెద్ద ఎంటర్టైనర్ అవుతుందని అనిపించింది.

**టైటిల్ సింగల్ అన్నారు.. ఇద్దరు హీరోయిన్స్ ఉన్నారు?**

చాలా కొత్త క్లైమాక్స్ ఇది. అందరికీ నచ్చుతుంది. నా క్యారెక్టర్, వెన్నెల కిషోర్ గారి క్యారెక్టర్. ఇద్దరు హీరోయిన్స్ క్యారెక్టర్స్‌ని ఆడియన్స్ చాలా ఎంజాయ్ చేస్తారు. ఈ నాలుగు క్యారెక్టర్లు కూడా ఆడియన్స్‌కి చాలా నచ్చుతాయి. క్లైమాక్స్ చాలా యూనిక్‌గా ఉంటుంది. అందరిని ఎంటర్టైన్ చేస్తుంది.

సినిమాని కంప్లీట్‌గా హైదరాబాద్‌లో తీసాం హైదరాబాద్ని చాలా కొత్తగా చూపించాం. ఈ మధ్యకాలంలో హైదరాబాద్‌ని ఇంత కొత్తగా ఎవరు చూపించలేదు. చాలా బెస్ట్ మూమెంట్స్‌ని క్యాప్చర్ చేశాం.

**వెన్నెల కిషోర్‌గారి క్యారెక్టర్ గురించి?**

మా ఇద్దరిలో ఎవరి క్యారెక్టర్ లేకపోయినా ఈ సినిమా లేదు. సినిమా చూసిన తర్వాత అది మీకే అనిపిస్తుంది. కిషోర్‌గారు వచ్చిన తర్వాతే ఈ ప్రాజెక్టుని 100% చేస్తున్నామని భావించాం.

**మీరు ఒక క్యారెక్టర్‌కి ఒక క్యారెక్టర్‌కి ట్రాన్స్ఫర్మేషన్ ప్రాసెస్‌ని ఎలా చూస్తారు?**

నేను ప్రతి క్యారెక్టర్‌నీ ఎంజాయ్ చేస్తాను. డైరెక్టర్‌తోనే ఎక్కువ ట్రావెల్ చేస్తాను. ఆ ట్రావెల్‌లోనే 50% వచ్చేస్తుంది. తర్వాత లొకేషన్‌లో ఇంకొంత క్యారెక్టర్ మీద కమాండ్ పెరుగుతుంది.

**మీరు డైలాగ్స్‌లో సపరేట్‌గా ఒక డిక్షన్ సృష్టించుకున్నారు.. దానికోసం ఎలాంటి ప్రాక్టీస్ చేస్తుంటారు?**

ముఖ్యంగా యంగ్స్టర్స్ ఆ డైలాగ్ డిక్షన్‌ని చాలా ఎంజాయ్ చేస్తున్నారు. వాళ్ళ కోసం నేను సపరేట్‌గా కేర్ తీసుకుని చేస్తున్నాను. వీలైనంతవరకు ప్రేక్షకుల్ని నవ్వించాలనేది నా ఉద్దేశం.

**నిర్మాతల సపోర్ట్ గురించి?**

షూటింగ్ జరుగుతున్నంత సేపు చాలా కంఫర్ట్ ఇచ్చారు. పోస్ట్ ప్రొడక్షన్‌లో కూడా చాలా కేర్ తీసుకున్నారు. వాళ్ళందరికీ చాలా అనుభవం ఉంది. కాబట్టి అంతా ఈజీగా జరిగింది.

**ఈ సినిమాలో మీ బాడీ లాంగ్వేజ్ కొత్తగా ఉంటుందా?**

అవునండి. ఇది ఒక లవ్ స్టోరీ. ఆ లవ్ స్టోరీలో ఉన్న ఫ్రెష్నెస్ బాడీ లాంగ్వేజ్ లో కూడా ఉంటుంది. గత చిత్రాలతో పోల్చుకుంటే ఈ సినిమాలో ఒక డిఫరెంట్ బాడీ లాంగ్వేజ్ ఆడియన్స్ చూస్తారు.

**విశాల్ చంద్రశేఖర్ మ్యూజిక్ గురించి?**

సినిమా ఒక హైపర్ ఎనర్జీతో వచ్చింది. దానికి తగ్గట్టు ఆయన ఎనర్జిటిక్ సాంగ్స్ ఇచ్చారు. ఆర్ఆర్ చాలా బాగా చేశారు. చాలా కొత్తగా ఉంటుంది. చాలా ఇన్నోవేటివ్ సౌండ్ ఉంటుంది. వేల్‌రాజ్‌గారు సూపర్ సినిమాటోగ్రఫీ ఇచ్చారు. ఆయన హైదరాబాద్‌ని చాలా కొత్తగా చూశారు. ఆ కొత్తదనం ఆడియన్స్ స్క్రీన్ మీద చూడబోతున్నారు. ఏదైనా ఒక స్టైల్ కొన్ని రోజుల తర్వాత బోర్ కొట్టేస్తుంది కదా.. ఫ్యూచర్లో ఒక కొత్త స్టైల్‌ని పట్టుకోవడానికి మీ వైపు నుంచి ఎలాంటి ప్రయత్నం చేస్తుంటారు? నేను ఇండస్ట్రీకి వచ్చి పదహారేళ్ల అవుతుంది. ఈ పదహారేళ్లలో ఎక్కడ కూడా బోర్ కొట్టించని సినిమాలే చేశానని భావిస్తున్నాను. రానున్న రోజులలో చాలా మార్పులు రాబోతున్నాయి. పెద్ద రెవల్యూషన్ రాబోతుంది. నెక్స్ట్ జనరేషన్ కిడ్స్ రాబోతున్నారు. ఆ మార్పుకి నేను సిద్ధంగా ఉన్నాను. ప్రతి క్యారెక్టర్‌లో ది బెస్ట్ ఇచ్చుకుంటూ వెళ్తున్నాను.

**స్వాగ్ సినిమా విషయంలో ఎలా ఫీలవుతున్నారు?**

సామజవరగమన, ఓం భీమ్ బుష్ సినిమాల తర్వాత వచ్చిన సినిమా కావడంతో స్వాగ్ ఒక ఫుల్ కామెడీ సినిమా అనుకున్నారు. మేము కూడా ప్రాపర్ కంటెంట్ ఇలా ఉంటుందని ప్రిపేర్ చేయలేకపోయాం. అందుకే చిన్న కన్ఫ్యూజన్ ఏర్పడిందని అనుకుంటున్నాను. ఫుల్ ఫన్ అని వచ్చిన వాళ్ళు కొంత డిసప్పాయింట్మెంట్ అయిన మాట నిజమే. ఒక డిఫరెంట్ కంటెంట్ సినిమా చూడాలనే ఆడియన్స్‌కి సినిమా చాలా నచ్చింది. టెలివిజన్‌లో వచ్చిన తర్వాత కూడా చాలా మంచి అప్లోజ్ వచ్చింది. ప్రయోగం చేసినప్పుడు వర్క్ కాకపోతే దానిని ఎక్స్పీరియన్స్ కింద చూడాలి. వర్క్ అయినా వర్క్ కాకపోయినా కొత్త ప్రయత్నం మానకూడదని నా అభిప్రాయం.

**కొత్తగా చేస్తున్న సినిమాలు గురించి?**

మృత్యుంజయ అనే ఒక థ్రిల్లర్ చేస్తున్నాను. అలాగే ఒక ఫ్యామిలీ ఎంటర్టైనర్ చేస్తున్నాను. అలాగే ఒక ఫారెస్ట్ బ్యాక్‌డ్రాప్‌లో ఒక సినిమా చేస్తున్నాను.

.....


GEETHA ARTS
ALLU ARAVIND
PRESENTS
KALYA
BOOKINGS
OPEN NOW
MAY 9TH
IN THEATRES WORLDWIDE
SREE VISHNU IS
#Single
CAARTHICK RAJU VIDYA KOPPINEEDI BHANU PRATAPA RIYAZ CHOWDARY
R.VELRAJ ISC VISHAL CHANDRASHEKAR PRAVEEN KL BHANU BHOGAVARAPU & NANDU SAVIRIGANA CHANDRIKA GORREPATI
ADITYA MUSIC

# 23 లాంటి హానెస్ట్ ఫిల్మ్‌ని సక్సెస్ చేయాలి

**- ట్రైలర్ లాంచ్ ఈవెంట్ లో హీరో ప్రియదర్శి**

**మల్లేశం, 8 A.M. మెట్రో చిత్రాలతో ప్రశంసలు పొందిన దర్శకుడు రాజ్ ఆర్ నిజమైన సంఘటనల నుంచి ప్రేరణ పొందిన మరో ఆసక్తికరమైన ప్రాజెక్ట్ "23" తో వస్తున్నారు. స్టూడియో 99 నిర్మించిన ఈ చిత్రంలో తేజ, తన్మయి ప్రధాన పాత్రలు పోషించారు. వెంకట్ సిద్దారెడ్డి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్. ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్ ఇప్పటికే సంచలనం సృష్టించింది. ఈ సినిమాని స్పిరిట్ మీడియా డిస్ట్రిబ్యూషన్ చేస్తుంది. సినిమా మే 16న గ్రాండ్‌గా రిలీజ్ కానుంది. తాజాగా మేకర్స్ ట్రైలర్ లాంచ్ చేశారు. హీరో ప్రియదర్శి, ఆస్కార్ అవార్డ్ విన్నింగ్ లిరిసిస్ట్ చంద్రబోస్ చీఫ్ గెస్ట్‌లుగా హాజరైన ఈ వేడుకు గ్రాండ్‌గా జరిగింది.**




**ట్రైలర్ లాంచ్ ఈవెంట్ లో ఆస్కార్ అవార్డ్ విన్నింగ్ లిరిసిస్ట్ చంద్రబోస్ మాట్లాడుతూ..** అందరికీ నమస్కారం. ఈ వేడుకలో అందరూ కూడా మనసు అంతరాళంలో నుంచి మాట్లాడినట్టుగా అనిపించింది. డైరెక్టర్ రాజ్ గారు వజ్ర సంకల్పంతో సినిమా తీస్తారు. నిలువెత్తు నిజాయితీ ఉన్న డైరెక్టర్ ఆయన. ఆయనలోని నిజాయితీ 23 సినిమాలో పనిచేసిన నటీనటులు టెక్నీషియన్స్ అందరిలోకి ప్రవహించి అందరూ కూడా చాలా నిజాయితీగా ఈ సినిమాకి పనిచేశారు. ఈ సినిమా కోసం పాటలు రాయడానికి సినిమాని చూడటం జరిగింది. సినిమా చూసిన తర్వాత దీనికి పాటలు రాయడం కంటే ఇంత మంచి సినిమాని ఆడియన్స్ లోకి ఎలా తీసుకెళ్లాలి, ఎలా రిలీజ్ చేయాలనే ఆలోచన ఎక్కువైంది. సృజనాత్మకతకి పెద్దపీట వేసే దర్శకుడు రాజ్ గారు. ఈ సినిమాలో మంచి సాహిత్యం రాసే అవకాశం దొరికింది. ఈ సినిమాలో నటించిన నటీనటులంతా చాలా సహజంగా పాత్రలలో ఒదిగిపోయారు. అసలు నటిస్తున్నారనే భావనే కలగలేదు. అంతా సహజ సిద్ధంగా ఉంది. ఈ సినిమా చాలా పెద్ద విజయం సాధించబోతుంది. నటనపరంగా మరో స్థాయిలో ఉండబోతుందని నమ్మకం నాకు ఉంది. మల్లేశం సినిమా ప్రియదర్శి గారికి ఎలా నటుడిగా జన్మనిచ్చిందో ఈ సినిమా కూడా ఇందులో నటించిన నటీనటులందరికీ కొత్త జన్మ ఇవ్వాలని కోరుకుంటున్నాను. ఈ సినిమాలో మూడు పాటలు రాసే అవకాశం ఇచ్చిన డైరెక్టర్ రాజ్ గారికి మరొకసారి ధన్యవాదాలు'అన్నారు

**హీరో ప్రియదర్శి మాట్లాడుతూ...** అందరికీ నమస్కారం. ఐదేళ్ల క్రితం ఇదే వేదిక మీద మల్లేశం ప్రీ రిలీజ్ ఈవెంట్ చేశాం. ఈ వేడుకకు నన్ను ఇన్వైట్ చేసిన రాజ్ గారికి థాంక్యూ. నా కెరీర్ కి కొత్త ఊపిరినిచ్చిన వ్యక్తి రాజ్ గారు. ఆ కృతజ్ఞతతో ఈ వేడుకకి రావడం జరిగింది. నాకు మల్లేశం లాంటి మంచి సినిమానిచ్చిన రాజ్ గారికి ఈ వేదిక మీద హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నాను. '23' సినిమా కథ నాకు తెలుసు. ఈ కథని చేయమని రాజ్ గారు నా దగ్గరికి వచ్చారు. కొన్ని వేరే ప్రాజెక్ట్స్ వల్ల నేను చేయడం కుదరలేదు. చాలా గొప్ప సినిమా ఇది. ఇలాంటి గొప్ప ఆలోచన, కథతో ప్రేక్షకులు ముందుకు వస్తున్న రాజ్ గారిని చూస్తుంటే చాలా గర్వంగా ఉంది. చరిత్రలో ఇలాంటి ప్రశ్నలు అడగడం చాలా అవసరం. రాజుగారు లాంటి డైరెక్టర్ ప్రొడ్యూసర్ ఉండడం తెలుగు సినిమా అదృష్టంగా భావిస్తున్నాను. ఈ ట్రైలర్ చూసిన తర్వాత నేను చేసుంటే బాగుండేదని చిన్నఈర్ష్య కలిగింది. ఇలాంటి ఇంపార్టెంట్ సినిమాని తప్పకుండా ఆడియన్స్ చూడాలి. తెలుగు సినిమా పాటకి కొత్త గౌరవం తీసుకొచ్చిన చంద్రబోస్ గారు ఈ వేదికపై ఉండడం చాలా ఆనందంగా ఉంది. చంద్రబోస్ గారి లాంటి గొప్ప రచయిత ఈ సినిమాకి పని చయడం చేయడం చాలా గర్వంగా ఉంది. తేజ, తన్మై తో పాటు ఈ సినిమాలో నటించిన నటీనటులందరికీ అభినందనలు. ఇలాంటి సినిమాలు తీసే బాధ్యత నటులుగా ఫిలిం మేకర్స్ గా మాపై ఎంత ఉందో ఇలాంటి మంచి సినిమాల్ని విజయవంతంగా ముందుకు నడిపించే బాధ్యత ప్రేక్షకులు పై కూడా ఉంది. మే 16 వ తారీఖున ఈ సినిమా తప్పకుండా థియేటర్స్ లో చూడండి. థాంక్ యూ' అన్నారు.

**డైరెక్టర్ రాజ్ రాచకొండ మాట్లాడుతూ..** అందరికీ నమస్కారం. చాలా స్ట్రాంగ్ టెక్నికల్ టీం తో చేసిన సినిమా 23. మార్క్ మ్యూజిక్ చేశారు. చంద్రబోస్ గారు, ఇండస్, రెహమాన్ లాంటి రచయితలు సినిమాకి పాటలు రాశారు. కార్తీక్, చిన్మయి, రమ్య బెహరా, కైలాష్ ఖేర్ లాంటి ప్రముఖ సింగర్స్ పాటలు పాడారు. చిన్న సినిమాల్లో ఇది చాలా పెద్ద సినిమా. థియేటర్ కోసం చాలా శ్రద్ధ తీసుకుని టెక్నికల్ గా చాలా ఫోకస్ తో చేసిన సినిమా ఇది. ఇది థియేటర్ కి పర్ఫెక్ట్ సినిమా. దయచేసి ఈ సినిమాని థియేటర్స్ లో చూడండి. అక్కడ చూస్తే ఓటిటిలో కూడా ఎంకరేజ్మెంట్ ఉంటుంది. ఇలాంటి సినిమాలు థియేటర్స్ లో ఆడితే థియేటర్స్ కల్చర్ బావుంటుంది. ఇక్కడ పని చేసిన అందరూ కూడా ఫ్యూచర్లో పెద్ద సినిమాలకి వర్క్ చేస్తారు. ఇలాంటి సినిమాలుని ప్రభుత్వాలు కూడా ఎంకరేజ్ చేయాలని రిక్వెస్ట్ చేశాను. కమర్షియల్ క్యాలిక్యులేషన్స్ తో చేసిన సినిమా కాదిది. ఇలాంటి సినిమాలను మీడియా కూడా కాస్త ప్రోత్సహించాలని కోరుకుంటున్నాను. ఈ సినిమాకి అందరి సహకారం ఉండాలని కోరుతున్నాను'అన్నారు.

**తన్మై మాట్లాడుతూ..** అందరికీ నమస్కారం. నా తొలి సినిమాకే చంద్రబోస్ గారు లిరిక్స్ రాయడం గొప్ప ఆనందాన్నిచ్చింది. ఇందులో ప్రతి పాట మా జర్నీని తెలియజేస్తుంది. అంత బ్యూటిఫుల్ గా లిరిక్స్ రాసిన చంద్రబాబు గారికి ధన్యవాదాలు. ఈ సినిమాలో అవకాశం ఇచ్చిన డైరెక్టర్ రాజ్ గారికి థాంక్యూ సో మచ్. ఒకడెబ్యు ఆర్టిస్ట్ కి ఫుల్ లెన్త్ రోల్ దొరకడం అదృష్టం. ఇది చాలా ఇంపార్టెంట్ ఫిలిం. ఒక ప్యూర్ లవ్ స్టోరీ ఉంది. తప్పకుండా ఈ సినిమాని అందరూ చూడాలి. మే 16న అందరూ ఈ సినిమాని చూసి మమ్మల్ని ప్రోత్సహించాలని కోరుకుంటున్నాను'అన్నారు

**యాక్టర్ తేజ మాట్లాడుతూ..** అందరికీ నమస్కారం. డైరెక్టర్ రాజ్ గారు వెరీ ప్యాసినేట్ ఫిలిం మేకర్. డబ్బులు కాదు మంచి సినిమా తీయాలని ఆయన ఎప్పుడూ తపన పడుతుంటారు. ఈ సినిమాలో నా క్యారెక్టర్ విన్న తర్వాత చాలా ఎక్సైటింగ్ గా అనిపించింది. నేను జీవిస్తున్న జీవితానికి కంప్లీట్ గా ఆపోజిట్ గా ఉండే క్యారెక్టర్. అందరూ తప్పు చేస్తారు. కానీ ఒక తప్పు ఎందుకు చేశారో అనేది ఈ సినిమాలో చాలా కొత్త కోణంలో చూపించడం జరిగింది. ఈ వేడుకకి ప్రియదర్శిగారు చంద్రబోస్ గారు రావడం చాలా ఆనందాన్ని ఇచ్చింది. చాలా ఇంపార్టెంట్ ఫిలిం ఇది. తప్పకుండా చూసి ఎంకరేజ్ చేస్తారని కోరుకుంటున్నాను.'అన్నారు

**యాక్టర్ పవన్ రమేష్ మాట్లాడుతూ..** అందరికి నమస్కారం. ఈ వేడుకలో చంద్రబోస్ గారిని కలవడం చాలా ఆనందాన్ని ఇచ్చింది. ఆయన ఈ సినిమాకి పాటలు రాయడం అదృష్టంగా భావిస్తున్నాను. ఈ సినిమా కథ చదివినప్పుడు మూడు రోజులు నిద్ర పట్టలేదు. అంతలా కదిలించే సినిమా ఇది. ఇందులో మంచి పాత్ర చేసే అవకాశం ఇచ్చిన డైరెక్టర్ రాజ్ గారికి, అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. ఈ సినిమా చూసిన తర్వాత దాస్ క్యారెక్టర్ ని ఎవరు మర్చిపోరు'అన్నారు

**యాక్టర్ ప్రణీత్ మాట్లాడుతూ..** అందరికీ నమస్కారం. రాజ్ గారు వెరీ జెన్యూన్ పర్సన్. చాలా హానెస్ట్ గా ఉంటారు. నిజాయితీతో తీసిన సినిమా ఇది. ఇది అందరికీ సినిమాలా కనిపిస్తుంది కానీ నా వరకు దీన్ని ఒక రెవల్యూషన్ గా చూస్తాను. ఈ సినిమాని జనాలు చూసి ఆదరిస్తే ఇప్పటికీ జైల్లో మగ్గుతున్న ఓ ఇద్దరికి స్వేచ్ఛ లభించే అవకాశం ఉంది. ఆ ఉద్దేశం నాకు ఈ సినిమాలో కనిపించింది. దయచేసి ఈ సినిమాని థియేటర్స్ లో చూసి ఆదరించాలని కోరుకుంటున్నాను'అన్నారు. ఈ వేడుకలో సినిమా యూనిట్ అంతా పాల్గొన్నారు.




ADITYA MUSIC
STUDIO 99
SPIRIT MEDIA
ALL ARE EQUAL, BUT SOME ARE MORE EQUAL
– GEORGE ORWELL
TRAILER
OUT NOW
FROM THE DIRECTOR OF MALLESHAM & 8 A.M. METRO
మల్లేశం
8 A.M. METRO
A FILM BY RAJ R
23
ఇరవై మూడు
INSPIRED BY TRUE EVENTS
MAY 16
RELEASE
YOUWE MEDIA
మన సమాజంలో చట్టం అందరికీ సమానంగా వర్తిస్తుందా..?



ఎఫ్1 వీకెండ్ మియామిలో 50 సెంట్స్, ఫ్లో రిడా, క్యూబా గూడింగ్ జూనియర్‌లతో

# రానా దగ్గుబాటి, లోకా లోకా క్రూ సందడి

మియామి ఎఫ్1 వీకెండ్ ఈసారి ఒక దేశీ ట్విస్ట్‌తో మరింత సంచలనం రేపింది.. ఇండియన్ యాక్టర్, ఎంటర్‌ప్రెన్యూర్ రానా దగ్గుబాటి, తన లోకా లోకా టకీలా టీంతో కలిసి నగరంలోని అత్యంత ఎక్స్‌క్లూజివ్ పార్టీల్లో సందడి చేస్తూ కనిపించారు. హాలీవుడ్ గ్లామర్, హిప్‌హాప్ స్టార్‌లు, ఇండియన్ స్టైల్‌లో ఈ వేడుకలో 50 సెంట్స్, ఫ్లోరిడా, ఆస్కార్ విజేత క్యూబా గూడింగ్ జూనియర్‌లు రానా, అతని టీంతో కలిసి సందడి చేశారు. ఈ జోష్ మియామి నగరమంతా చర్చగా మారింది. ప్రపంచ వ్యాప్తంగా తన విజన్‌కి పేరుపొందిన రానా, ఈ వేడుకలో తన భాగస్వాములు అయిన ఇండియన్ మ్యూజిక్ స్టార్ అనిరుధ్, సీరియల్ ఎంటర్‌ప్రెన్యూర్ శ్రీ హర్ష వడ్లమూడితో కలిసి తమ ప్రీమియమ్ టకీలా బ్రాండ్ అయిన లోకా లోకాను ప్రమోట్ చేస్తున్నారు. ఎఫ్1 మియామి గ్రాండ్ ప్రిక్స్‌కు ప్రపంచం నలుమూలల నుండి సెలబ్రిటీలు, రేసింగ్ స్టార్లు వచ్చి చేరగా, లోకా లోకా పార్టీ హై-ప్రొఫైల్ నెట్‌వర్కింగ్‌కి స్టేజ్‌గా నిలిచింది.

ఫోటోలు, వీడియోల్లో రానా లైట్ మూడ్‌లో కనిపించగా, క్యూబా గూడింగ్ జూనియర్‌తో నవ్వులు పంచుకున్నారు, అలాగే 50 సెంట్స్‌తో బ్యాక్‌స్టేజ్‌లో కలిసాడు. ఇంతలో 50 సెంట్స్ తన సర్‌ప్రైజ్ పెర్ఫార్మెన్స్‌తో సందడిని మరింత పెంచాడు. ఇది ఇండియన్ ట్యాలెంట్, అమెరికన్ స్టైలుతో కలసిన ఒక స్టైలిష్ కలయికగా మారింది.

ప్రపంచ లైఫ్‌స్టైల్ వర్గాల్లో లోకా లోకా మంచి పేరు తెచ్చుకుంటున్న తరుణంలో, రానా భారత్‌లో తన నెక్స్ట్ జెన్ బ్రాండ్, కంటెంట్ సామ్రాజ్యాన్ని నిర్మిస్తుండగా, ఇలాంటి సందర్భాలు ఆయనను ఒక రియల్ కల్చరర్ బ్రిడ్జిగా నిలుపుతున్నాయి ఇండియన్ క్రియేటివ్ ఎనర్జీని, వ్యాపారవేత్తల ప్రతిభను గ్లోబల్ నెట్‌వర్కుల్లోకి తీసుకెళుతున్నారు. ఎఫ్1 వీకెండ్ అంతా స్పీడ్ గురించి ఐతే రానా దగ్గుబాటి, లోకా లోకా స్టైల్ అండ్ సెలబ్రేషన్.



# మే 30న విడుదలకు సిద్ధమవుతున్న 'షష్టి పూర్తి'

**లేడీస్ టైలర్ విడుదలైన 38 ఏళ్ల తర్వాత డా. రాజేంద్ర ప్రసాద్, అర్చన కలిసి నటించడం... ' మేస్ట్రో ' ఇళయరాజా చాలా ఏళ్ల తర్వాత ఒక తెలుగు సినిమా ప్రచారం కోసం హైదరాబాద్ రావడం , మీడియాతో ముచ్చటించడం... 'ఆస్కార్ విజేత ' ఎమ్ ఎమ్ కీరవాణి తొలిసారి ఇళయరాజా సంగీత దర్శకత్వంలో పాట రాయడం.. ఎస్.పి. చరణ్ తొలిసారిగా ఇళయరాజా స్వర సారథ్యంలో పాట పాడటం... ఏనాడూ ప్రెస్ మీట్స్ లో కనపడని సుప్రసిద్ధ కళా దర్శకుడు ' పద్మశ్రీ ' తోట తరణి ఈ సినిమా టీజర్ రిలీజ్ వేడుకలో పాల్గొని మాట్లాడటం... ఇలాంటి ఎన్నో విశేషాలతో 'షష్టి పూర్తి' చిత్రం 'టాక్ ఆఫ్ ది టాలీవుడ్'గా నిలిచింది.**

రూపేష్, ఆకాంక్ష సింగ్ హీరో హీరోయిన్లుగా నటించిన ఈ చిత్రం ద్వారా పవన్ ప్రభ దర్శకునిగా పరిచయమవుతున్నారు. 'మా ఆయి (MAA AAIE) ప్రొడక్షన్స్' పతాకం పై రూపేష్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్రాన్ని ఈ నెల 30న విడుదల చేయనున్నారు. ఈ సందర్భంగా దర్శక నిర్మాతలు పవన్‌ప్రభ, రూపేష్ మాట్లాడుతూ– ఈ సినిమాకి ఎందరో హేమాహేమీలు పనిచేశారు. అభినయంలో ఆరితేరిన రాజేంద్ర ప్రసాద్, అర్చన ఈ సినిమాకు మెయిన్ అస్సెట్. ఇక ఇళయరాజా స్వరాల వల్ల మా చిత్రానికి ప్రేక్షకుల్లో గొప్ప అటెన్షన్ వచ్చింది. ఇప్పటికే విడుదల చేసిన రెండు పాటలు టాప్ లిస్ట్‌లో ఉన్నాయి. మళ్లీ వింటేజ్ ఇళయరాజాను వింటున్నామని అందరూ ప్రశంసిస్తున్నారు. 'ఏదో ఏ జన్మలోదో ..' పాటకు ప్రముఖ సంగీత దర్శకుడు కీరవాణి సాహిత్యం అందించడం మా అదృష్టం. రెహమాన్ రచించిన 'ఇరు కనులు కనులు కలిసి మురిసె' పాటను ఎస్పి చరణ్ , విభావరి ఆలపించారు. ఎక్కడ విన్నా ఈ పాటలే వినిపిస్తున్నాయి. ఈ పాటల కారణంగా ప్రేక్షకుల్లోనే కాకుండా , బిజినెస్ సర్కిల్స్‌లో కూడా మా సినిమాపై స్పెషల్ అటెన్షన్ వచ్చింది. అలాగే ఇటీవల రిలీజ్ చేసిన టీజర్‌కి కూడా సూపర్ రెస్పాన్స్ వచ్చింది. అవుట్ పుట్ కూడా అద్భుతంగా వచ్చింది. కచ్చితంగా ఈ సమ్మర్ కి మంచి ఫీల్ గుడ్ మూవీ తో వీడ్కోలు చెప్పవచ్చు. మిగిలిన 3 పాటలను, ట్రైలర్‌ను త్వరలోనే విడుదల చేస్తాం " అని తెలిపారు.

రాజేంద్రప్రసాద్, అర్చన, రూపేష్, ఆకాంక్షా సింగ్, 'కాంతార' ఫేమ్ అచ్యుత్‌కుమార్, సంజయ్ స్వరూప్, తెనాలి శకుంతల, ఆనంద చక్రపాణి, రాజ్ తిరందాసు, మురళీధర్ గౌడ్, 'చలాకి' చంటి, 'బలగం' సంజయ్, అనుపమ స్వాతి, రుహీనా, అనిల్, కెపి పాల్ రాము, మహి రెడ్డి, శ్వేతా, లత, ప్రవీణ్ కుమార్, శ్రీధర్ రెడ్డి, అంబరీష్ అప్పాజీ ఇందులో ప్రధాన తారాగణం.






# కాంత నుంచి భాగ్యశ్రీ బోర్సే స్పెషల్ పోస్టర్

దుల్కర్ సల్మాన్ మోస్ట్ ఎవైటెడ్ పీరియాడికల్ మూవీ'కాంత' అద్భుతమైన స్టార్ కాస్ట్, ఇంట్రస్టింగ్ ప్రమోషనల్ కంటెంట్ తో సంచలనం సృష్టిస్తూనే ఉంది. లీడ్ పెయిర్ దుల్కర్ సల్మాన్, భాగ్యశ్రీ బోర్సేల స్టన్నింగ్ ఫస్ట్ లుక్స్ మంచి బజ్ క్రియేట్ చేశాయి. ఈరోజు హీరోయిన్ భాగ్యశ్రీ బర్త్డే సందర్భంగా మేకర్స్ స్పెషల్ పోస్టర్ని రిలీజ్ చేశారు. భాగ్యశ్రీని క్లాసిక్ లుక్ లో ప్రజెంట్ చేసిన ఈ పోస్టర్ అదిరిపోయింది. ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. ఈ సినిమా షూటింగ్ పూర్తయింది. పోస్ట్-ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. త్వరలోనే మేకర్స్ ప్రమోషన్ని కిక్ స్టార్ట్ చేస్తారు. కాంత గొప్ప కథ, నటీనటులు, టెక్నికల్ టీంతో మస్ట్ వాచ్ సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ అందించబోతోంది. సినిమా విడుదల తేదీని త్వరలో అనౌన్స్ చేయనున్నారు.


Maa Aaie
PRODUCTIONS
'ISAIGNANI'
ILAIYARAAJA
MUSICAL
MAY
30
IN THEATRES
PAVAN PRABHA'S
షష్టిపూర్తి
Rupeysh
THOTA THARANI M M KEERAVANI RAAM KARTHIKA SRINIVAS R
RAMKISHAN CHAITANYA PRASAD REHMAN AYESHA MARIAM
SWARNA NIXON ESHWAR PENTI PULAGAM CHINNARAYANA
ANNAPURNA STUDIOS




## దుల్కర్ సల్మాన్ ఐ యామ్ గేమ్ షూటింగ్

### తిరువనంతపురంలో గ్రాండ్ పూజా కార్యక్రమంతో ప్రారంభం

**దుల్కర్ సల్మాన్ హీరోగా, నహాస్ హిదాయత్ దర్శకత్వంలో రూపొందుతున్న ప్రతిష్టాత్మకమైన సినిమా "ఐ యామ్ గేమ్" తిరువనంతపురంలో గ్రాండ్ పూజతో షూటింగ్ ప్రారంభమైయింది. ఈ చిత్రాన్ని దుల్కర్ సల్మానే తన స్వంత బ్యానర్ వేఫారర్ ఫిల్మ్స్ పై నిర్మిస్తున్నారు. పూజ కార్యక్రమానికి ప్రధాన తారాగణం హాజరయ్యారు. అందులో ప్రముఖ నటులు యాంటోని వర్గీస్, తమిళ దర్శక-నటుడు మిస్కిన్ ముఖ్యంగా పాల్గొన్నారు. మిస్కిన్ ఈ చిత్రంతో మలయాళంలోకి అడుగుపెడుతున్నారు.**

ఈ చిత్రానికి కథను సజీర్ బాబ, ఇస్మాయిల్ అబుబక్కర్, బిలాల్ మొయిదు అందించారు. డైలాగ్ రైటర్స్ గా ఆధర్ష్ సుకుమారన్, షహబాస్ రషీద్ పని చేస్తున్నారు. ఇది దుల్కర్ సల్మాన్‌కు 40వ చిత్రం కావడం విశేషం, అలాగే నహాస్ హిదాయత్ బ్లాక్‌బస్టర్ 'ఆర్‌డిఎక్స్' తర్వాత దర్శకత్వం వహిస్తున్న ప్రాజెక్ట్ కావడం మరో హైలెట్. యాంటోని వర్గీస్, మిస్కిన్ ఈ చిత్రంలో భాగమవుతున్నారని ప్రకటించడంతో ఇప్పటికే అభిమానుల్లో భారీ ఉత్సాహం నెలకొంది. తిరువనంతపురంలో చిత్రీకరణ మొదటి షెడ్యూల్ కొనసాగుతోంది. ఇది దుల్కర్ ఇప్పటి వరకు చేసిన మలయాళ చిత్రాలలో అత్యంత భారీ బడ్జెట్ చిత్రంగా రూపొందుతోంది. ఇందులో హై-వోల్టేజ్ యాక్షన్ సన్నివేశాలు ఉండబోతున్నాయి. ప్రత్యేకంగా రూపొందించిన టైటిల్ పోస్టర్ ఇప్పటికే సోషల్ మీడియాలో వైరల్ అవుతూ, సినిమాపై భారీ అంచనాలు నెలకొల్పింది.

## థగ్ లైఫ్ జూన్ 5న గ్రాండ్ రిలీజ్



**పాన్ ఇండియా స్థాయిలో ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న సినిమాల్లో 'థగ్ లైఫ్' ప్రత్యేకంగా నిలుస్తోంది. ఇండియన్ సినిమాలో రెండు పవర్ హౌసెస్ ఉలగనాయగన్ కమల్ హాసన్, విజనరీ డైరెక్టర్ మణిరత్నం మూడున్నర దశాబ్దాల తరువాత ఈ సినిమాతో మళ్లీ కలసి రావడం విశేషం. వీరి కాంబినేషన్ లో వచ్చిన లెజెండరీ మూవీ నాయకుడు భారత చలనచిత్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచింది. అందుకే ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌పై అంచనాలు ఆకాశాన్నంటుతున్నాయి. మాఫియా గ్యాంగ్‌స్టర్ నేపథ్యంలో సాగే ఈ కథలో ఇంటెన్స్ డ్రామా, ఎమోషన్స్ తో నిండిన కథనాన్ని 'థగ్ లైఫ్' అందించబోతోంది.**

ఈ ఉత్సాహానికి మరింత ఊపునిచ్చే అంశం హీరో సింబు కీలక పాత్రలో కనిపించనున్నాడు. ఈ పాత్ర కథకు బలాన్ని, డైనమిజాన్ని అందించ నుంది. ఈ చిత్రంలో త్రిషా కృష్ణన్, సాన్యా మల్హోత్రా, అశోక్ సెల్వన్, అభిరామి, ఐశ్వర్య లక్ష్మి, జోజు జార్జ్ ముఖ్యమైన పాత్రల్లో నటిస్తున్నారు. ఆస్కార్ విన్నర్ ఏఆర్ రెహమాన్ మ్యూజిక్ అందిస్తున్న ఈ చిత్రంలోని ఫస్ట్ సాంగ్ 'జింగుచా' వెడ్డింగ్ యాంథమ్‌గా అదరగొట్టింది. రెహమాన్ తన ప్రత్యేక శైలిలో ఆధునిక బాణీలతో ఈ పాటను అద్భుతంగా మలిచారు. మంగ్లీ, శ్రీకృష్ణ, ఆశిమా మహాజన్, వైశాలి సామంత్ ప్లజెంట్ వోకల్స్‌తో పాటకు ప్రాణం పోశారు. అనంత శ్రీరామ్ రాసిన లిరిక్స్ పాటకి పండుగ వాతావరణాన్ని ఇచ్చాయి. ఇది శబ్దాల, నృత్యాల, సాంస్కృతిక ఉత్సవంగా నిలుస్తోంది. సాంగ్ విజువల్‌గా ఐఫీస్ట్‌లా వుంది. కమల్‌హాసన్ తన ప్రజెన్స్‌తో కట్టిపడేశారు, సాన్యా మల్హోత్రా ఎనర్జిటిక్ డ్యాన్స్‌తో అద్భుతంగా మెప్పించింది. సింబు, త్రిష, ఇతర నటులు కూడా తమ ప్రజెన్స్ పాటను మరోస్థాయికి తీసుకెళ్ళారు. ఈ సినిమాను కమల్ హాసన్, మణిరత్నం, ఆర్ మహేంద్రన్, శివ ఆనంద్ కలిసి రాజ్‌కమల్ ఫిలిమ్స్ ఇంటర్నేషనల్, మద్రాస్‌టాకీస్ బ్యానర్లపై నిర్మిస్తున్నారు. ఉదయనిధి స్టాలిన్ రెడ్ జైయింట్ మూవీస్ ఈ చిత్రాన్ని ప్రెజెంట్ చేస్తోంది. శ్రేష్ఠ్ మూవీస్ ద్వారా ఈ సినిమా తెలుగులో విడుదలవుతుంది. గతంలో విక్రమ్, అమరన్ లాంటి బ్లాక్‌బస్టర్లు అందించిన ఈ సంస్థ ఇప్పుడు 'థగ్ లైఫ్'ను తీసుకొస్తోంది. సినిమా జూన్ 5న విడుదల కానుంది.



## కళ్ళు చెదిరేలా మండాడి నుండి సుహాస్ ఫస్ట్ లుక్

ప్రముఖ నిర్మాణ సంస్థ ఆర్‌ఎస్ ఇన్ఫోటైన్‌మెంట్ అధినేత ఎల్రెడ్ కుమార్ తన 16వ ప్రాజెక్ట్ గా "మండాడి" అనే స్పోర్ట్స్ యాక్షన్ డ్రామాను ప్రకటించింది. "సెల్ఫీ" సినిమాతో తన ప్రతిభను నిరూపించుకున్న దర్శకుడు మతిమారన్ పుగళేంది ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ప్రధాన పాత్రలో నటుడు సూరి కనిపించనున్న ఈ చిత్రంలో తెలుగులో మంచి గుర్తింపు పొందిన సుహాస్ తన తమిళ అరంగేట్రం చేస్తున్నారు. కథానాయికగా మహిమా నంబియార్ నటిస్తున్నారు. అన్ని భాషల్లోను ఆకట్టుకునేలా చిత్రాన్ని మలుస్తున్నారు. ఇటీవల టైటిల్ మరియు సూరి ఫస్ట్ లుక్‌ను విడుదల చేసిన నిర్మాతలు, తాజాగా సుహాస్ ఫస్ట్ లుక్‌ను విడుదల చేశారు. లుంగీ ధరించి, నెరిసిన జుట్టుతో, జెర్సీ వేసుకుని "సునామీ రైడర్స్" బృందంతో సముద్రతీరంలో నిలిచిన సుహాస్ రూపం అభిమానులను ఆకట్టుకుంటోంది. మరో పోస్టర్‌లో సూరి, సుహాస్ ఇద్దరూ స్వయంగా పడవలు నడుపుతూ ఒకరికి ఒకరు వ్యతిరేకంగా కనిపించడం సినిమాలో వారి మధ్య జరిగే గట్టి పోరును సూచిస్తోంది. సుహాస్ ఈ చిత్రంలో బలమైన ప్రతినాయకుడిగా కనిపించనున్నాడు.



SONALI NARANG PRESENTS
SREE VENKATESWARA CINEMAS LLP
(A Unit of Asian Group)
WITH THE BLESSINGS OF NARAYANDAS K NARANG
AMIGOS CREATIONS Pvt. Ltd.
IN CINEMAS
20TH JUNE
WORLDWIDE
SEKHAR KAMMULA'S
KUBERAA
SUNIEL NARANG
PUSKUR RAM MOHAN RAO
THANK YOU
A DEVI SRI PRASAD MUSICAL
THOTA THARANI
NIKETH BOMMI
KARTHIKA SRINIVAS R
ADITYA MUSIC
prime video




**RNI No.APTEL / 2001/4894,** Chitranjali Telugu Film Weekly, Edited - Printed & Published by Aedula Jayapraksh, # 3, Filmnagar Co-operative Housing Society Complex, Film Nagar, **Hyd-500096.**